వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 14, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు



## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా




## కబ్జాదారుల కోరల నుండి కేయూ భూములకు
# విముక్తి కలిగేనా..?

వందల కోట్లు విలువ చేసే భూములు అన్యాక్రాంతం

కబ్జాలు నిజమే అంటున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

పోలీస్ శాఖ, కబ్జాదారులు, కేయూ మధ్య భూ వివాదం పరిష్కారం అయ్యేనా..?

**హన్మకొండ జిల్లా బ్యూరో- ప్రభాతవార్త:**
చారిత్రాత్మకమైన ఓరుగల్లు జిల్లా కేంద్రంలో వేల మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా, విద్యా కుసుమాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో 1976లో హన్మకొండ నగర నడిబొడ్డు బీమారం రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 265లో సుమారు 585 ఎకరాల్లో విశాలమైన ప్రాంగణంతో ఏర్పడ్డ కాకతీయ యూనివర్సిటి ఎంతోమంది నిరుపేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిద్దిన ఘనత కేయూది. ఎన్నో ఉద్యమాలకు సైతం నిలయంగా కాకతీయ యూనివర్సిటీ ఉండేది.

2 లో..

## ప్రత్యేక అధికారులు పంచాయతీ విధులపై
## అవగాహన కలిగి ఉండాలి..





16లో..



### రాయపర్తి పి.హెచ్.సి ఆకస్మిక తనిఖీ

రికార్డుల పరిశీలన,సిబ్బంది పని తీరు మెరుగుపరుకోవాలని

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

డి.ఎమ్.హెచ్.ఓ డా.లలితాదేవి

16లో..

## వివాదాస్పదంగా మంగపేట
# ఆరోగ్య కేంద్రం



- వివాదాలకు కేరాఫ్ ఆ వైద్య అధికారి తీరు
- ఉన్నతాధికారులకు ఫిర్యాదుల వెల్లువ
- జిల్లా కేంద్రానికి చేరిన పంచాయితీ
- ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో కనిపించని నమ్మకం

**మంగపేట సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుంది. కొంత అరకొర ట్రైనింగ్ ఉన్న ఆర్ఎంపీలపై రోగుల్లో కొద్దోగొప్పో నమ్మకం ఉండి వారి వద్దకే వెళ్ళి డబ్బులు ఇచ్చి వైద్యం చేయించు కుంటున్నారు. దానికి నిదర్శనమే ప్రభుత్వ వైద్యశాలలు వెలవెల పోతున్నాయి. ఆర్ఎంపీల వద్ద రోగులు బారులు తీరుతున్నారు. మంగపేట మండలంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న వైద్యురాలి వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఆమె విధులకు సక్రమంగా రాకపోగా వచ్చిన రోగుల పట్ల నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారని, వైద్య పరీక్షలు చేయడం లేదని, ఆ వైద్యశాలలో సమయ పాలన పాటించడం లేదని వైద్యశాలకు వచ్చిన రోగులను పట్టించు కోవడం లేదని అనేక ఆరోపణలతో వారి పంచాయితీ జిల్లా కేంద్రానికి చేరింది. ఈవ్యవహారంపై చర్యలు ఉంటాయని పై అధికారులు చెప్తున్నారు.



2 లో..

# కబ్జాదారుల కోరల నుండి కేయూ భూములకు విముక్తి కలిగేనా...?

**మొదటి పేజీ తరువాయి**

కాకతీయులు పరిపాలించిన గడ్డపై వారి చిహ్నంగా ఏర్పడ్డ కాకతీయ యూనివర్సిటీ భూములను సిఆర్‌పిఎఫ్, పోలీస్ బెటాలియన్ శాఖ కొంత భూమిని తాత్కాలికంగా ఆక్రమించుకోగా యూనివర్సిటీలోని రాజకీయ పలుకబడి కలిగిన అధ్యాపకులు కొందరు, రాజకీయ నేతలు వారి బినామీలు సుమారు 50 ఎకరాలకు పైగా ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టగా దీనిపై కేయూ విద్యార్థులు పలు మార్లు ఉద్యమాలు చేసినప్పటికి రాజకీయల పలుకుబడితో భూకబ్జాదారులు వీసీల అండదండలతో గత 20 సంవత్సరాల నుండి పేట్రేగిపోతున్నారు. గతంలో కూడా కేయూ భూములపై రగడ జరిగినప్పటికి అది కొద్ది రోజులు మాత్రమే తెరపైకి రావడం మళ్లీ కెయూ భూ ఆక్రమణల వివాదం కనుమరగవడం పరిపాటి అయ్యింది. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సైతం మరింత భూమిని ఆక్రమించుకొని భూ ఆక్రమణ దారులు దర్జాగా ఒక 20కి పైగా బహుళ అంతస్తులను నిర్మించుకున్నారు. అందులో కొందరు ప్రైవేటు వ్యక్తులు కాగా మరికొందరు కేయూలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే అధ్యాపకులు సైతం ఉండటం గమనార్హం. కాగా ఈ అన్యాక్రాంతం అయిన భూములను లోతుగా పరిశీలించినట్లయితే పోలీస్ శాఖకు సంబందించిన సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ మరియు కేయూ పోలీస్ స్టేషన్ కోసం తాత్కాళిక సిఆర్‌పిఎస్ బెటాలియన్ కోర్టర్స్ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్లకు పోలీస్ శాఖ అర్జి పెట్టుకోగా కొంత భూమిని పోలీస్ శాఖకు నాటి కలెక్టర్లు కేటాయించినట్లు తెలుస్తోంది. ఇదే అదునుగా భావించిన ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ మంత్రుల, ఎమ్మెల్యేల, రాజకీయ అండదండలతో భూ బకాసురులు పేట్రేగిపోయి కేయూ క్రాస్ పెద్దమ్మగడ్డ ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న పెగడపల్లి డబ్బాల వారకు కొంత మంది కేయూ భూములను ఆక్రమించి ప్లాట్లుగా చేసి గతంలో అమ్ముకున్న సంఘటనలు కోకొల్లలు, ఇటు కరీంనగర్ ప్రధాన రహదారి ఆనుకొని ఉన్న భూములను సైతం అన్యాక్రాంతం అయినట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడం, కేయూ విద్యార్థులు, హన్మకొండ నగర వాసుల ఫిర్యాదు మేరకు ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం కేయూ భూములపై స్పందించి సర్వే చేయించాలని అధికార యంత్రంగాన్ని ఆదేశించడంతో పాటు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణపై సీరియెస్‌గా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్యాక్రాంతం అయిన కేయూ భూములను కాపాడాలని, విద్యార్థుల విజ్ఞప్తి మేరకు విజిలెన్స్ అధికారులను నియమించగా అధికారులు ఇటీవలనే సర్వే చేయించి కేయూ అక్రమణ భూములపై దర్యాప్తు ముమ్మరం చేశారు. గత పక్షం రోజులుగా దర్యాప్తు చేసిన విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్ అధికారుల బృందానికి కేయూ భూముల ఆక్రమణ నిజమే అని అధికారులు తేల్చేశారు. కాగా ఇందులో గత కొన్ని సంవత్సరాలుగా బహుళ అంతస్తులు నిర్మించుకొని ఉన్న సుమారు 20 భవణాలను అధికారులు గుర్తించారు. అందులో బహుళ 15 అంతస్తులపై విచారణ జరిపి వాటికి కూల్చే దిశగా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. హైదరాబాద్ రాష్ట్ర రాజదానిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా లాంటి వ్యవస్థను ఓరుగల్లులో కూడా ఏర్పాటు చేయాలనే డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోంది. కాగా అక్రమించుకున్న భూముల్లో అక్రమంగా పెద్ద పెద్ద భవనాలు నిర్మించుకున్న కబ్జాదారులు కోర్టుకు పోయే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా కబ్జా దారులు ఒక్క అడుగు ముందుకు వేసి గతంలో కాకతీయ యూనివర్సిటీ కోసం భూములను అమ్మిన రైతుల నుండి తాము కొనుగోలు చేసినట్లుగా నకిలీ డాక్యుమెంట్లను సైతం సృష్టించి దొంగచాటుగా రిజిస్ట్రేషన్లు సైతం చేసుకున్నట్లు అధికారుల దుస్థితికి వచ్చింది. కాగా రాజకీయంగా అధికారులపై ఒత్తిడి తెచ్చి తమ భూములను కాపాడుకోవాలనే దురుద్దేశంతో కబ్జాదారులు కోర్టును సైతం ఆశ్రయిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా రూపాయలు వంద కోట్లకు పైగా విలువ చేసే సుమారు 50 ఎకరాల అన్యాక్రాంతమైన విలువైన కేయూ భూములను కేయూకే దక్కాలని ఉన్న విద్యను అభ్యాసించే భావితరాల విద్యార్థులకు ఆటస్థల మైదానం విశాలంగా ఉండాలని నూతనంగా నిర్మించే హాస్టళ్లు, విద్యాబోధన తరగతుల కోసం స్థలం కేయూకే దక్కాలని, సిఆర్‌పిఎస్ బెటాలియన్ పోలీస్ శాఖ కూడా ఆక్రమించిన భూములను వదిలివేయాలని కేయూ విద్యార్థులు, ప్రజా సంఘాలు, పలు విద్యార్థి సంఘాలు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరి ఆక్రమణకు గురైన భూములు కేయూకు చెందుతాయో లేదో వేచి చూడాల్సిందే.







# వివాదాస్పదంగా మంగపేట ఆరోగ్య కేంద్రం

**మొదటి పేజీ తరువాయి**

దీనిలో ఎంత వరకు నిజమన్నది తెలియాల్సి ఉంది. మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న వైధ్యురాలుపై అనేక ఆరోపణలు, పిర్యాదులు వస్తున్న క్రమంలో జిల్లా వైధ్యాధికారి రంగంలోకి దిగారు. విలేకరులతో సమావేశాన్ని పెట్టి మరీ సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఆరోపణలపై విచారణ చేపట్టామని ఆమె చెప్పిన దానిపై చర్యలు ఉంటాయని డీఎంహెచ్ఓ అప్పయ్య తెలిపారు. అసలు సమస్య ఎక్కడ ఉంది అనే దానిపై విచారణ జరుగుతుందని వైధ్యులు అందుబాటులో ఉండి వైధ్యశాలకు వచ్చే వారికి వైధ్యం చేయాలని అదే వైధ్యుని అంతిమ లక్ష్యం అన్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా ఇక్కడ ఉన్న వైధ్యురాలిని మారిస్తే వచ్చే వాళ్ళు సక్రమంగా విధులు నిర్వహిస్తారా అని అప్పయ్య చెప్పడం చర్చాంశ నీయంగా మారింది. అయితే వైధ్యశాలకు వచ్చే రోగులు ఎంతో ఇబ్బందితో దూర ప్రాంతాల నుండి వస్తే వైధ్యశాలలో వైధ్యులు ఉండరని ఉన్నా ఏదో మాట్లాడుకుంటూ కాలక్షేపం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే జ్వరంతో బాదపడుతున్నామని పరీక్షలు చేయాలంటే పరీక్షలు అవసరం చెప్తున్నారని రక్త పరీక్షలు చేయకుండా ఏజ్వరం అని ఎలా తెలుస్తుందని రోగులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ వైధ్యశాలల్లో నిధుల లోపం ఉండటంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అప్పయ్య తెలిపారు గమనార్హం. మంగపేట పీహెచ్‌సీలో కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాల్సి ఉందని తెలిపారు. అసలు ప్రభుత్వ వైధ్యులపై ప్రజల్లో నమ్మకం కలగడం లేదు. ఎంబీబీఎస్ చదివి ట్రెనింగ్ పూర్తి చేసి చిన్న చిన్న రోగాలకు వైధ్యం కూడా సక్రమంగా చేయలేక పోతున్నారు ఈలోపం ఎక్కడ ఉంది. ఎటువంటి చదువులేని ఎక్కడో వైధ్యశాలల్లో కొన్ని రోజులు పని చేసి కొంత అనుభవంతో గ్రామాల్లో ప్రాథమిక చికిత్స అంటూ బోర్డులు పెట్టుకుని ఏరోగాలకైనా చికిత్సను చేస్తున్నారు. మరి ఎంబీబీఎస్ వైధ్యులు ఉచితంగా పరీక్షలు చేసి మందులను అందిస్తున్నారు అయినా అక్కడ వైధ్యం చేయించు కోవడానికి రోగులు ఇష్ట పడటం లేదు. స్థానికంగా ఉన్న ఆర్ఎంపీలు చేస్తున్న వైధ్యం మీద రోగులకు నమ్మకం కలుగుతుందని డబ్బులు ఇచ్చి మరీ వైధ్య పరీక్షలు, చికిత్స చేయించు కుంటున్నారు. అసలు ఈలోపం ఎక్కడ ఉంది అంటే వైధ్యుల వద్దే ఉంది లక్షల్లో జీతాలు తీసుకుంటూ ఆర్ఎంపీల కన్నా అద్వాన్నంగా వైధ్యం చేస్తున్న ప్రభుత్వ వైధ్యులపై ఎవరిలో నమ్మకం ఉంటుంది. గ్రామాల్లో ఆర్ఎంపీల వద్ద ప్రైవేట్ వైధ్యశాలల్లో రోగులు బారులు తీరుతున్నారు. మరి ప్రభుత్వ వైధ్యశాలల్లో అన్ని వసతులు ఉన్నా రోగులు లేక వెలవెల పోతున్నాయి. గ్రామాల్లోకి వైధ్యులు తమ సిబ్బందితో వెళ్ళి . వైధ్య శిభిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉచితంగా రక్త పరీక్షలు చేసి మందులు అందిస్తారు అయినా ప్రజలు అక్కడ వైధ్యం చేయించుకోరు. అసలు లోపం ఎక్కడ ఉంది. ఒక్కో గ్రామంలో సుమారు 1వెయ్యి నుండి 2వేల మంది వరకు ప్రజలు ఉంటారు జ్వరాలతో గ్రామాల్లో ఎక్కడ చూసినా మంచాలు పట్టిన వారే కనిపిస్తారు కానీ ప్రభుత్వ వైధ్యశాలకు రారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైధ్యశాలల్లో చేస్తున్న వైధ్యంపై ప్రజలకు నమ్మకం కలిగించేలా వైధ్యులు వైధ్యం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితా ప్రదర్శన

రాయపర్తి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :



గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామంలోని వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రదర్శించబడినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శుక్రవారం తెలిపారు. మండలప్రజా పరిషత్ కార్యాలయంలో 40జీపీలకు సంబంధించిన ఓటరుజాబితా ప్రదర్శనకు ఉంచడంజరిగిందని, ఓటర్లు తమ ఓటును వార్డుల వారీగా సరిచూసుకోవాలని, ఎమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21లోగా మీ గ్రామపంచాయతీలో రాతపూర్వకంగా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి కె.ప్రకాష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**– రాయపర్తి జీపీలో జాబితా ప్రదర్శన..:**

మండలకేంద్రంలోని రాయపర్తి జీపీలో పంచాయతీ సెక్రటరీ వల్లి వినోద్‌కుమార్ స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామంలోని వార్డుల వారీగా ఓటరు జాబితాను ప్రదర్శించారు. రాయపర్తి మండల పరిధిలో 14వార్డులకు గాను 4898ఓటర్లు నమోదు కాగా ఇందులో ఎలాంటి కరెక్షన్ ఉన్నా జీపీ కార్యాలయానికి వచ్చి ఓటర్లు తమ ఓటర్ ఐడీ కార్డును సరిచూసుకోవాలని పంచాయతీ సెక్రటరీ తెలిపారు. కార్యక్రమంలో జీపీ కారోబార్ మల్లయ్య, సిబ్బంది మాజీ సర్పంచ్‌లు మహ్మద్ ఉస్మాన్, గ్యార నర్సయ్య, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీసాయి కాలనీలో ఘనంగా కుంకుమ పూజా కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :

శ్రీసాయి కాలనీలో గణనాథుని సన్నిధిలో కుంకుమ పూజా కార్యక్రమంతోపాటు అన్నప్రసాద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గణపతి నవరాత్రుల సందర్భంగా శ్రీ సాయి కాలనీవాసులు ప్రతీసంవత్సరం గణనాథుని మందిరంలో గణపతిని ఆవిష్కరించి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈకార్యక్రమంలో పెద్దసంఖ్యలో కుటుంబ సభ్యులు, కాలనీవాసులు వంశీకృష్ణ, రాజేందర్, మహేందర్, శ్రీనివాస్, రాము, పవన్, రఘుతోపాటు ఇండియన్ యూత్ అసోసియేసన్ కాలనీ యూత్ బాధ్యులు విష్ణు, వంశీ వినీత్, నందు, సాయి, నితిన్, శ్రీనాథ్, శ్రీకాంత్, గణేష్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

# మహిళ శిశు సంక్షేమ మిషన్ మహిళలపై అవగాహన కార్యక్రమం

**-హాజరైన కిషోర్ బాలికలు, విద్యార్థులు**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండలంలోని దామెర గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మహిళా సాధికారత కేంద్రం నుండి అవగాహన కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ మిషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు లింగ వివేక్షత చూపరాదని కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. బాల బాలికల పట్ల మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. ఆపద సమయంలో విద్యార్థులకు హెల్ప్ లైన్ కోసం 1098 మహిళల కోసం 181, 14567 సైబర్ నెరల కోసం 1930కు కాల్ చెయ్యాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ.. విద్యార్థులు సరైన పద్ధతిలో చదువుకొని విద్యా అభ్యసనాన్ని అవలంబించుకొని తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల అభ్యుదాన్ని పెంచుకొని మంచి నడవడిని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు మహిళా సాధికారత అధికారి కోఆర్డినేటర్ కళ్యాణితోపాటు స్వర్ణలత, మానస సూపర్వైజర్ ప్రసన్న, పాఠశాల హెచ్ఎం సదానందం, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలంలో బిఆర్ఎస్ నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు.ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నేడు వందలాది మందితో అరికెపూడి గాంధీ ఇంటిని ముట్టడి చేస్తాడనే నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు.చెన్నారావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు.అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, పార్టీ మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, మండల యూత్ అధ్యక్షుడు మూడ్ రమేష్, మండల నాయకులు ఎర్ల మల్లయ్య, సోషల్ మీడియా మండల ఇన్చార్జి సుమన్ రాథోడ్, పార్టీ సోషల్ మీడియా మండల ఇన్చార్జి మురళీ నాయక్, సదిరం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో....**

కాంగ్రెస్ పార్టీ నేతలు భయానక వాతావరణం సృష్టిస్తూ తెలంగాణ రాష్ట్రములో గుండాగిరితో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేయడాన్ని నిరసిస్తూ పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ చలో హైదరాబాద్ పిలుపునివ్వడంతో ఖానాపురంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మరియు పార్టీ నాయకులను స్థానిక ఎస్ఐ రఘుపతి ఆధ్వర్యంలో ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ప్రకాష్ రావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర రావణకాష్టగా మారిందని,అభివృద్ధి తెలంగాణలో హింస మార్గాన్ని వాతావరణాన్ని సృష్టిస్తూ కాంగ్రెస్



పార్టీ నేతలు గుండాలుగా మారి బిఆర్ఎస్ పార్టీ నేతలపై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ప్రజల చేతిలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో మైనార్టీ మండల అధ్యక్షుడు అజహర్, నాయకులు బుస అశోక్, వడ్డే రాజశేఖర్, గంగారపు రాజు, తరాల శ్రీనివాస్, మైనుద్దీన్, కోడి అశోకన, దేవులపల్లి యాలాద్రి, మారబోయిన రాజేంద్రవసాద్ తదితరులు ఉన్నారు.

**నెక్కొండలో....**

కాంగ్రెస్ పార్టీ నేతలు భయానక వాతావరణం సృష్టిస్తూ తెలంగాణ రాష్ట్రములో గుండాగిరితో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేయడాన్ని నిరసిస్తూ పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఛలో హైదరాబాద్ పిలుపునివ్వడంతో నెక్కొండ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, మాజీ వార్డు సభ్యులు తోట సాంబయ్య, బండారి రమేష్, బోనాల హరీష్, బిఆర్ఎస్ పట్టణ యూతన అధ్యక్షుడు బొడ్డుపెల్లి రాజు, సోషల్ మీడియా ఇంచార్జి మహ్మద్ ఖలీల్, యూత్ నాయకులు వద్దూరి సంపత్, ఈదునూరి శ్రీనాథ్, ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**దుగ్గొండిలో....**

బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా దుగ్గొండి పోలీసులు అరెస్టు చేయడం సరికాదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం భారత రాష్ట్ర కమిటి పార్టీ ఛలో హైదరాబాద్ పిలుపునివ్వడంతో ముందస్తుగా బిఆర్ఎస్ నాయకులను ఊరటి మైపాల్‌రెడ్డి మేర్గు రాంబాబు, కొల్లూరి రామ్మోహన్‌రావు, శంకర్, మణి, తొగరు వెంకటేశ్వర్లు, కూస రమేష్, లింగమూర్తి, కూస సుమన్, కామిశెట్టి ప్రశాంత్‌లను దుగ్గొండి ఎస్ఐ వెంకటేశ్వర్లు అరెస్టు చేసి వ్యక్తిగత పూచిపైన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రంజిత్‌కుమార్, సరితలు ఉన్నారు.

**నల్లబెల్లిలో....**

నిన్నజరిగిన బిఆర్ఎస్, అధికార పార్టీ నాయకుల మధ్య జరిగిన దాడులకు నిరసనగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రయత్నించినా బిఆర్ఎస్ నాయకులను స్థానిక పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసినట్లు స్థానిక పోలీసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం కాక ముందే దాడులు, రౌడీ ఇజాల లాంటి పరిణామాలకు దిగుతున్నారని ప్రజాస్వామ్యాన్ని అబాసుపాలు చేస్తూ నియంతలా వ్యవహరిస్తున్నారన్నారు. రాజ్యాంగ బద్ధంగా నిరసన తెలిపి శాంతియుత కార్యక్రమాలు చేపడుతున్నప్పటికి పోలీసులచే అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# సీతారాం ఏచూరి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సేవలను ఎప్పుడు మరిచిపోమని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో గురువారం సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తమాన కమ్యూనిస్టు అగ్రగాణీ నాయకుల్లో సీతారాంఏచూరి ఒకరన్నారు. ఆయన ఆకస్మిక మృతి ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెల్పూరి మొగిళి అక్కపెల్లి సుధాకర్, పుచ్చకాయల నర్సింహారెడ్డి, చల్లా నర్సింహారెడ్డి, కొంగర నర్సింహస్వామి, కోడెం రమేష్, బ్రహ్మాచారి, మల్లయ్య, కొర్ర సంజీవరెడ్డి, చెల్పూరు నారాయణ తదితరులు పాల్గొన్నారు. కాగా ఏచూరి మరణం దేశానికి తీరని లోటని ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. దేశంలో వామ పక్ష ప్రజా ఉద్యమాలకు తీరని నష్టమన్నారు. ఆయన ఆశయాలను ఎప్పుడు మరిచిపోమన్నారు.

**నల్లబెల్లిలో.....**

సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపట్ల అన్ని కమ్యూనిస్టు పార్టీల నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు ఘన నివాళి అర్పించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో సీతారాం ఏచూరికి చిత్రపటానికి శుక్రవారం పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించడంతో పాటు ఘన నివాళి అర్పించారు. ప్రజా పోరాటంలో తనదంటూ దేశ వ్యాప్తంగా ముద్ర వేసుకున్న మహనీయుడు ఏచూరి అని వారు గుర్తు చేశారు. సిపిఎం, సిపిఐ, ఎంసిపిఐ యు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుక్కలు అడ్డు వచ్చి ద్విచక్ర వాహనం బోల్తా

చెన్నారావుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

కుక్కలు అడ్డు వచ్చి ద్విచక్ర వాహనం బోల్తా పడడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని తిమ్మరాయుని పహాడ్ గ్రామంలో గురువారం రాత్రి జరిగింది.స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామ శివవారు చంద్రు తండాకు చెందిన కేలోతు రవీందర్ అనే వ్యక్తి వరంగల్‌లో భవన నిర్మాణ పనులు చేస్తుంటారన్నారు.రోజు మాదిరిగానే ఇంటికి వస్తున్న క్రమంలో తిమ్మారాయణి పహాడ్ గ్రామంలో ప్రధాన రహదారిపై ఊర కుక్కల గుంపు అడ్డం వచ్చిందన్నారు.దీంతో వాహనం బోల్తా పడి రవీందర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయన్నారు.గ్రామీణ వైద్యులు సమ్మె మూలంగా ప్రాథమిక చికిత్స లభించలేదన్నారు.వెంటనే 108 వాహనంలో నర్సంపేటకు తరలించారు.ప్రస్తుతం నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు.కాగా గ్రామాల్లో కుక్కలు బెడద రోజురోజుకు అధికమవుతున్న ఎవరు పట్టించుకోవడం లేదన్నారు.రాత్రి పూట వెళ్లాలంటే ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనంటున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

బచ్చన్నపేట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని రైతువేదికలో పలు గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ 107మంది లబ్ధిదారులకు చెందిన చెక్కులను రెవెన్యూ అధికారులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, డీటీ ఫణికిషోర్, పాక్స్‌చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, రెవెన్యూ సిబ్బంది పలు గ్రామాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సందేశంను ఫోన్‌కాన్ఫరెన్స్ ద్వారా లబ్దిదారులకు వినిపించారు. ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల వాగ్దానాల హామీలు లక్షరూపాయలతో పాటు తులం బంగారం అందించాల్సి ఉందని, త్వరలో మరో మారు వచ్చే కళ్యాణ లక్ష్మీ చెక్కులతోపాటు తులం బంగారం అందించేందుకు తమవంతు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పలు గ్రామాల లబ్ధిదారులు, రెవెన్యూ అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# గుండెపోటుతో వ్యక్తి మృతి

కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన వబ్బ రాంచందర్ గౌడ్(54) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. ఉదయం సమయంలో గుండెనొప్పి రావడంతో స్థానికంగా ఆర్ఎంపి ద్వారా వైద్యం అందించిన నొప్పి తగ్గక పోవడంతో మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించినట్లు స్థానికులు, బంధువులు తెలిపారు. మృతుడు రాంచందర్ గౌడ్‌కు భార్య విజయతో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నట్లు తెలిపారు. రాంచందర్ గౌడ్ అకాల మరణంతో ధన్వాడ గ్రామంలో విషాధ చాయలు అలుముకున్నాయి.

# పటిక,నల్లబెల్లం పట్టివేత

నెల్లికుదురు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



అక్రమంగా తరలిస్తున్న ఓ వ్యక్తినుండి నల్లబెల్లంతోపాటు పటికను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని ఆలేరు స్టేజ వద్ద ప్రభుత్వ నిషేధిత 22 క్వింటాళ్ళ నల్లబెల్లంతోపాటు 1క్వింట పటికను ట్రాలీ వాహనంలో మహబాద్ మండలం ఆయోద్యకు చెందిన గుగులోతు నెహ్రు మండలంలోని ఆలేరు స్టేజివద్దకు చేరుకున్న వాహనాన్ని సమాచారం మేరకు పట్టుకుని సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నర్సింహులపేట : మండలంలోని కొత్తతండాలో గుర్తు తెలియని వ్యక్తులు వాహనం 7క్వింటాళ్ళ నల్లబెల్లంతోపాటు 1కింటా పటికను అక్రమంగా తరలిస్తున్న క్రమంలో స్వాదీనం చేసుకుని ఒక్కరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నగేష్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....శుక్రవారం తెల్లారురూమున పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో వస్రాం తండావైపు గుర్తు తెలియని వ్యక్తులు నల్లబెల్లం,పటికను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుని స్వాదీనం చేసుకుని విచారించగా తన పేరు కోటేష్ రమేష్ గొల్‌బొడ్కా తండాకు చెందిన వాడిగా తెలిపాడన్నారు.వాహనంతోపాటు నిందితునిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# అనారోగ్యంతో ప్రైవేట్ ఉపాధ్యాయుడు మృతి

ఇనుగుర్తి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన కథనం ప్రకారం విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న వి మురళి(42) అనారోగ్యం కారణాలతో మృతి చెందారు.కాగ మృతునికి భార్య స్వప్న,కూతురు అక్షయ,కూమారుడు హర్షవర్ధన్ ఉన్నారు.

# చెరువులను పరిశీలించిన సీఐ మహేందర్‌రెడ్డి

దేవరుప్పుల, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలకేంద్రంలోని గణేష్ నిమజ్జన సమయంలో మండపాల నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చెరువుల నిమజ్జనం స్థలాలను వారు పరిశీలించారు. మండలకేంద్రాలతోపాటుగా పలు గ్రామల్లోనూ వాడవాడలో కొలువుదీరిన గణనాథులను నిమజ్జనం చేసే సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం చెరువువద్ద వరు తరలిస్తున్న క్రమంలో మద్యం సేవించవద్దని, ఒకవేళ సేవిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. నిమజ్జనం ఉత్సవాలలో డీజేలు అనుమతి లేదని, ఎవరైనా పెడితే వారిపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, యాకేష్, యాకూబ్, అశోక్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక**

**-కిష్టంపేటలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం**



*కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ ఆదేశాల మేరకు జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారిణీ డాక్టరన ఉమాదేవి, స్థానిక పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక ఆధ్వర్యంలో కాటారం మండలంలోని ధన్వాడ సబ్‌సెంటర్ పరిధిలో గల కిష్టంపేటలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరికీ ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు వంపిణీ చేశారు. గ్రామంలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగించారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గునియా, కలరా వ్యాధులు రాకుండా ఉండాలంటే మన ఇంటి చుట్టూ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ కవర్లు, టైర్లు ఉండకుండా చూడాలన్నారు. నీటిపై ఎప్పుడూ మూతలు పెట్టుకోవాలని తెలియజేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదనన ఆదేశాల మేరకు జిల్లా ఎప్పుడమిక్ టీం ప్రైవేట్ హస్పిటల్స్‌ను సందర్శించారు. జ్వరాల గురించి ఆరా తీసీ డెంగ్యూ జ్వరాలు లేవని తెలియజేశారు. ప్రయివేటు ఆసుపత్రిలో టెస్టులకు సంబంధించిన ధరలను ఆసుపత్రిలో డిస్ప్లే చేయవలసిందిగా ఎపిడమిక్ టీం రమేషన కుమార్ తెలియజేశారు. ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ వందన, జిల్లా ఎపడమిక్ టీం రమేష్ కుమార్, టి.పరమేశ్వర్, ఓ గోపి, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, సమ్మయ్య, హెల్త్ సూపర్‌వైజర్ సరళ, ఏఎన్ఎం పి.రజిత, సరిత, ఆశాలు పాల్గొన్నారు.




## అన్నదానం నిర్వహించిన మాజీ జడ్పీ చైర్‌ఫర్సన్ దంపతులు

*కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల లక్ష్మీదేవర ఆలయం వద్ద ప్రతిష్టించిన గణపతి వద్ద జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ దంపతులు శుక్రవారం పాల్గొని పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం వారు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి నేరుగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో శ్రీహర్షిణీ-రాకేష్ కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-వైద్యాధికారిణీ డాక్టర్ పి.నాగరాణి**

*మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ నాగరాణి ప్రజలకు సూచించారు. శుక్రవారం మండలంలోని పాత ఇస్సీపేట గ్రామంలో ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలను సేకరించారు. అనంతరం గ్రామంలో డ్రైడే నిర్వహించి గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, రక్షణ చర్యలు పాటించడం వల్ల వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని, ఆరోగ్య సూత్రాలు పాటించాలని తెలిపారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుందని, అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని, వ్యాధులను మొదటి దశలో గుర్తించడం వలన వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో ఏఎన్ఎం సునీత, ఆశాలు విజయ, ప్రియాంక, శ్రీలత, తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీలో ఘనంగా పోషణ్ అభియాన్

*కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని గుండ్రాత్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ టీచర్ తోటపెల్లి వెంకటలక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా పలువురు మాట్లాడుతూ..అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, నాణ్యత, ప్రీస్కూల్ కార్యక్రమాలు, ఆరోగ్యలక్ష్మీ, భోజనం విషయాలపై అవగాహన కల్పించారు. పిల్లల అక్షరాభ్యాసం నిర్వహించడంతో పాటు పోషణ ప్రతిజ్ఞ, ప్రీస్కూల్ ప్రతిజ్ఞను చేయించారు. అదేవిధంగా పోషణ మాసంలో భాగంగా అన్ని విధాల పోషకాహారాల గురించి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు సరైన పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. నూతన విద్యా విధానంలో భాగంగా ప్రీస్కూల్ ఆటపాటలతో అవకాశాలను కల్పిస్తూ నేర్చుకునే విధంగా ప్రీస్కూల్ విద్యను ఏవిధంగా పిల్లలకు నేర్పించాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్, అంగన్‌వాడీ టీచర్ రాజ్యలక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాయి క్రిష్ణ, ఆశావర్కర్ యస్.రజిత, విఒలు బండం విజయ, తోటపెల్లి సంధ్యారాణి, సిప తోటపెల్లి భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ కాలనీ గణపతి వద్ద కుంకుమ పూజ

**-భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కాలనీ మహిళలు**

**-అన్నదానం నిర్వహించిన ఎర్ల సతీష్ దంపతులు**

*కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీ గణపతి వద్ద శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీకి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గణపతి వద్ద పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాంప్రదాయ పద్ధతిలో మహిళలు పసుపు, కుంకుమతో గౌరమ్మను తయారు చేసి గణనాథున్ని ప్రత్యేకంగా పూజించారు.అదేవిధంగా గణపతి నవరాత్రుల్లో భాగంగా ఆదర్శనగర్ కాలనీకి చెందిన ఎర్ల సతీష్-సుస్మిత దంపతులు కీ.శే ఎర్ల సమ్మయ్య జ్ఞాపకార్థంగాఅన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పురోహితులు నిఖిల్, ఆదర్శనగర్ కాలనీకి చెందిన మహిళలు, కాలనీవాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 18న ఎస్‌జిఎఫ్ఐ క్రీడా పోటీలు

*కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ఈనెల 18న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జిఎఫ్ఐ) క్రీడలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి దేవా నాయక్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. అండర్-14, అండర్-17 బాలబాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాలలో పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ స్టడీ ధృవీకరణ పత్రాలతో 18వ తేదీ ఉదయం 9గంటల లోగా మండల కన్వీనర్ పీడి విజయలక్ష్మీని సంప్రదించాలన్నారు. అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ పిఈటి యం.శ్రీనివాస్, పీడి మహేందర్, కోచ్ వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయులు వీరన్న, శ్రీధర్, సరిత, గౌతమి, రాజేశ్వరిలకు రిపోర్ట్ చేయాలని తెలిపారు.

## ఓటరు జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ

*చిట్యాల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

మండలంలోని 24గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితాలను సిద్ధం చేసినట్లు ఎంపిడిఓ రామకృష్ణ తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈనెల 14నుండి 21వరకు అభ్యంతరాలను రాతపూర్వకంగా ఆయా గ్రామ పంచాయతీలలో ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ఇందుకోసం ప్రతి గ్రామ పంచాయతీలో ప్రచురించడం జరిగిందని తెలిపారు. తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ మినహ 24పంచాయతీలలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని ఎంపిడిఓ కోరారు.

## రైతులకు పెట్టుబడి సాయం ఎక్కడా..!

**-బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్**

**-రైతుల ఖాతాల్లో రైతుబంధు వెంటనే జమచేయాలని డిమాండ్**

*కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



ఈఏడాది వానాకాలం పంట ముగింపు దశకు వస్తున్న కూడా ఇంతవరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం, గత ప్రభుత్వం అమలు చేసినటువంటి రైతు బంధును, రైతుభరోసాగా ఇస్తామని బూటకు హామీలు ఇచ్చి ఒఒక్క పంట కోతదశకు వచ్చిన కూడా, ప్రస్తుత ప్రభుత్వం ఇస్తానన్న ఎకరానికి రూ.15వేలు, రైతు భరోసా పథకం ఎక్కడా అని ప్రశ్నించారు. దాని విధివిధానాలు ఇప్పటికీ స్పష్టం చేయకపోగా గత ప్రభుత్వం పెట్టుబడి సహాయంగా ఆగష్టు చివరి వరకు అయినా అందించినటువంటి ఒక సంవత్సరానికి ఎకరాకు రూ.10వేల చొప్పున ఇచ్చిన రైతుబంధు పైన వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని వివిధ రకాల నిబంధనలను పెట్టి రుణమాఫీ కాకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఖండిస్తున్నట్లు తెలిపారు. రైతు రుణమాఫీలో బాధితులుగా బీద, మధ్యతరగతి అణగారిన ప్రజలే అధికం, బీదలు రుణమాఫీ పథకాన్ని నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే రూ.2లక్షల లోపు మొండి బకాయిలు ఉన్నవారికి కుటుంబ యజమాని(రుణగ్రస్తుడు) భర్త చనిపోయిన వారికి, వారి కుటుంబాలకు నిబంధనల పేరుమీద రుణమాఫీ చేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే వారికి కూడా రుణమాఫీ చేయాలని అన్నారు. అర్హులైన రెండు లక్షల పైబడిన రుణబకాయిలు కలిగిన వారికి ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి విధివిధానాలను ఖరారు చేయలేదని, మండల స్థాయి ప్రభుత్వ వ్యవసాయ అధికారులు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. 2లక్షల పైబడిన రైతులకు ఎప్పుడు రుణమాఫీ చేస్తారని, దానియొక్క విధివిధానాలు ఏంటో వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే ఏనెలలో ఏతారీఖు వరకు 2లక్షల పైబడిన వారికి రుణమాఫీ చేస్తారో వెంటనే రైతులకు తెలుపాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## బాధితుడికి సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

*చిట్యాల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



మండల ంలోని ముచినిపర్తి గ్రామ శివారు వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన వనపర్తి సదయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆర్థికంగా నష్టపోయిన సదయ్యను ఆదుకునేందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.60వేలను మంజూరి చేయించారు. ఈమేరకు మండల అధ్యక్షుడు గుట్ల తిరుపతి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్‌లు బాధితుడికి చెక్కు అందించారు. కార్యక్రమంలో నాయకులు గన్నారం సదానందం, మూత రమేష్, ముదత్తు రమేష్, బండి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోగోట్టుకున్న వస్తువులను క్షేమంగా అప్పజెప్పిన ఆర్టీసీ సిబ్బంది

ప్రభాతవార్త-బాలసముద్రం:



శుక్రవారం ఉదయం ఇద్దరు భార్యభర్తలు జనగాం డిపోకి చెందిన ఆర్టీసీ ఎర్క్స్రెస్ బస్సు నంబర్ 4446 ఉప్పల్లో ఎక్కి హనుమకొండ బస్టాండ్లో దిగినారు.హడావిడిలో వారు తమ యొక్క హ్యాండ్ బ్యాగ్ను బస్సులో మర్చిపోయినారు.కొంత సమయం తర్వాత బ్యాగు గుర్తుకు రావడం,విలువైన వస్తువులు దాంట్లో ఉండటంతో ఏడుస్తూ బస్టాండలో ఉన్నటువంటి స్టేషన్ మేనేజర్ నిర్మలకి విషయం చెపడంతో స్పందించిన స్టేషన్ మేనేజర్ నిర్మల అట్టి బస్సు యొక్క టికెట్ తీసుకొని ఆ టికెట్ ద్వారా కండక్టర్ సెల్కి ఫోన్ చేసి విషయం తెలియచేయగా కండక్టర్ బస్టాండ్లోనే బస్సును పక్కనపెట్టి లంచ్ చేస్తున్నామని తెలియజేయడంతో వెంటనే స్టేషన్ మేనేజర్ నిర్మల బస్సు వద్దకు వెళ్లి అట్టి బ్యాగ్ని గుర్తించి ఆ బ్యాగును తీసుకొని వచ్చి బ్యాగును పొగొట్టుకున్న ప్రయాణికులకు స్టేషన్ మేనేజర్ నిర్మల అందజేశారు. ఆ బ్యాగుని గుర్తించి ఆ బ్యాగును తీసుకొని వచ్చి బ్యాగును పొట్టుకున్న ప్రయాణికులకు స్టేషన్ మేనేజర్ నిర్మల అందజేశారు. ఆ బ్యాగ్లో నాలుగు తులాల బంగారం, పదివేల రూపాయల క్యాష్ నగదు ఉన్నట్లు వారు తెలియజేశారు. ఇట్టి విషయమై వెంటనే స్పందించి అట్టి బ్యాగును వారికి అప్పజెప్పడంతో హనుమకొండ స్టేషన్ మేనేజర్ నిర్మలకి బ్యాగును పొగొట్టుకున్న ప్రయాణికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వారికి సహకరించిన ఆర్టీసి సిబ్బందికి ఆ ప్రయాణికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో బస్‌స్టేషన్ మేనేజర్ నిర్మలతో బస్టాండ్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం చేసే ప్రాంతాలను పరిశీలించిన ఆర్డీవో

శాయంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని దేవుని చెరువు,పత్తిపాక,ప్రగతి సింగారం గ్రామాల శివారులోని వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాలను పరకాల ఆర్డీఓ డాక్టర్ కే.నారాయణ పరిశీలించారు.నిమజ్జనం చేసే సమయంలో ప్రమాదాలు చోటు చేసుకోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.విగ్రహాలు తరలించే వాహనాలను క్రమపద్దతిలో ఉండే విధంగా డ్రైవర్లకు సూచనలు చేయాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపకుండా పోలీసులు ముందస్తు తనిఖీలు నిర్వహించాలన్నారు. భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గణేశుని నిమజ్జన ప్రాంతాల్లో భారీ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు.విగ్రహాలను నిమజ్జనం చేసే బ్రిడ్జి వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసకోకుండా పోలీసులు భద్రత కల్పించాలన్నారు.స్థానిక తహసీల్దార్ కె.సత్యనారాయణ, ఎంపీడివో ఫణిచంద్ర, ఎస్సై ప్రమోద్ కుమార్, ఎంపీఓ రంజిత్, ఎమ్మార్ఐ శరత్ కుమార్, ఏఆర్ఐ రమేష్, శాయంపేట,పత్తిపాక ప్రగసింగారం గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు మడికొండ రత్నాకర్, రాజారాం, కిరణ్ పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే రెండు రోజుల్లో పూర్తి చేయాలి

శాయంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ఇంటింటి సర్వే రెండు రోజుల్లో పూర్తి చేయాలని తాసీల్దార్ కల్వల సత్యనారాయణ అన్నారు.స్థానిక తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ బిఎల్ఓలు ఇంటింటి సర్వే 2,3 రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు.సూపర్వైజర్లు ప్రతిరోజు పర్యవేక్షించి డిఎల్ఓలు త్వరలో పూర్తిచేసేలా చూడాలన్నారు.ఇంటింటి సర్వేలో మరణించిన డబుల్ ఓటర్లను గుర్తించి ఫారం-7 ద్వారా తొలగించాలని సూచించారు.బిఎల్వోలు ఇంటింటి సర్వేలో నిర్లక్ష్యం చేస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎంఆర్ఐ శరత్ కుమార్, ఏఆర్ఐ రమేష్, సీనియర్ సహాయకులు అచ్చారావు, జూనియర్ సహాయకులు శైలజ, రాజు, రికార్డ్ అసిస్టెంట్ సత్యం, తులసి, మోహన్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను పరిష్కరించాలి

### -ఏఐకెఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లేపు ఉపేందర్‌రెడ్డి

ప్రభాతవార్త- బాలసముద్రం:



రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐకేఎఫ్ జాతీయ కమిటీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్ ముందు ధర్నా చేసి డిఆర్వోకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవ అద్యక్షులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ స్వామినాథన్ కమీషన్ సిఫార్సులకు అనుగుణంగా కనీస మద్దతు ధర నిర్ణయించి చట్టం చేయాలని, రుణం విముక్తి చట్టం తీసుకురావాలని ఎంఎస్‌పి సీటూ 50 శాతం కొనుగోలు హామి చట్టం అమలు చేయాలన్నారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. వ్యవసాయ ఉపకరణాలపై జీఎస్టీ ఎత్తి వేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని బేషరుతుగా రైతులందరికి వర్తింపజేయాలన్నారు. 2022 విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు పంట రుణాలు, ప్రభుత్వ పథకాలు రైతు బీమా పంట నష్టపరిహారము వర్తింపజేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి కోడ్ రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని రైతులకు 50 సంవత్సరాలు నిండిన రైతులకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని మార్కెట్ దోపిడిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, ఏఐకేఎఫ్ హనుమకొండ జిల్లా అద్యక్షులు కుసం బుచ్చన్న, జిల్లా కమిటీ సభ్యులు పెద్దిరెడ్డి మహేందర్‌రెడ్డి, నీల రవీందర్, మాస్ సావిత్రి మంద, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచిన శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు

ప్రభాతవార్త- సుబేదారి:



హనుమకొండ జెన్ఎస్‌లో జరిగిన అథ్లెటిక్స్‌లోని వివిధ విభాగల్లో శ్రీనివాస రామానుజన్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభను కనబరిచి కాంస్య రజిత పథకాలను చేజిక్కించుకున్నారు. శుక్రవారం రోజు ఉదయం శ్రీనివాస రామానుజన్ హైస్కూల్లో డైరెక్టర్ కరస్పాండెంట్ అరుణ రాజిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రధానోత్సవం చేశారు. కరస్పాండెంట్ అరుణ మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పథకాలను పొందిన విద్యార్థులను అభినందించారు. మునుముందు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని, ఉత్తమ ప్రతిభను కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు తిరుపతిరెడ్డి, రాకేష్, అధ్యపకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలి వెళ్లిన కాంగ్రెస్ నేతలు

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవవార్త :

మండల కాంగ్రెస్ నేతలు హైదరాబాదుకు తరలి వెళ్లారు. శుక్రవారం రోజున హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారం కార్యక్రమానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచరులైన మండల కాంగ్రెస్ నేతలు ప్రత్యేక బస్సులలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు గజ్జల రమేష్, ఒద్దుల సంపత్, నేతల మోహన్, వీరన్న నాయక్, కృష్ణరాజు, సుమన్, తాళ్ళపల్లి కిరణ్, తాళ్లపల్లి సదానందం, సిద్దిమల్ల వెంకన్న, ఆనందం, పొన్నం రాజు, నారాయణరావు, రత్నాకర్ రెడ్డి, ఎండి పాషా, గోపాల్‌రావు, దాసరి లక్ష్మీపతి, మాడుగుల యాదగిరి, మాడుగుల రాజ, కొమురయ్య జేమ్స్, రఘుపతి, రామారావు, రవి తదితరులు పాల్గొన్నారు.




## మండల కేంద్రంలో కామ్రేడ్‌సీతారాం ఏచూరికి ఘన నివాళి

పర్వతగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసిన సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పిస్తూ మౌనం పాటించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాదాసి యాకూబ్, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ 1974లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎన్ఎఫ్ఐలో సభ్యుడిగా చేరి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం సభ్యునిగా పనిచేస్తూ అత్యవసర పరిస్థితుల్లో కొంతకాలం అజ్ఞాతంలోకి పోవడం జరిగిందన్నారు.దేశంలో అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తర్వాత డిల్లీలో జేఎన్యు విద్యార్థి నాయకునిగా సీతారాం ఏచూరి మూడుసార్లు ఎన్నికయ్యారన్నారు.ఈ తర్వాత అంచలంచెలుగా ఎదిగి సిపిఎం ప్రధాన కార్యదర్శి అయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాకూబ్, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జిల్లా ధర్మయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జిల్లా శ్రీనివాస్, సిపిఎం పార్టీ మండల నాయకులు జిల్లా రమేష్, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు బొంపల్లి రుక్మిణి, యుటిఎఫ్ జిల్లా నాయకులు బైరి తిరుపతి, బానోతు మోహన్, కాసున, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

పర్వతగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి విషయంపై బిఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో మండలాల్లో అలెర్ట్ చేసిన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బిఆర్ఎస్ మండల నాయకులు మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్, మండల బిఆర్ఎస్ నాయకులు చింతపట్ల సోమేశ్వరరావు, లూనావత్ పంతులు,యాకయ్య, తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## శాయంపేట బిఎస్‌యు నూతన కమిటీ ఎన్నిక

శాయంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

శాయంపేట బహుజన స్టూడెంట్స్ యూనియన్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నట్టు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని తీర్చాలేకపోయిందని అన్నారు.శాయంపేట బిఎస్‌యు మండల అధ్యక్షునిగా పెంబర్తి భరత్, ఉపాధ్యక్షుడిగా పరకాల రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రవణ్,నాయకులు కార్తీక్, సాయి, నాగరాజు, అరవింద్, ప్రసాద్‌లను నూతనంగా ఎన్నుకున్నట్లు తెలియజేశారు.

# ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా?

### ప్రజా సమస్యలు విస్మరిస్తున్న కాంగ్రేస్

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు గంధ్రకోట సుధీర్ యాదవ్



**ములుగు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టు చేస్తారా ? అని బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు గంధ్రకోట సుధీర్ యాదవ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా శుక్రవారం టిఆర్ఎస్ జిల్లా నాయకులు గంధ్రకోట సుధీర్ యాదవ్ హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో ములుగు జిల్లా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని అన్నారు. ఈ సందర్భంగా సుధీర్ యాదవ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు సరికాదని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే దాడులు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. ఓట్లు సీట్ల కోసమే తప్పా కాంగ్రేస్ పార్టీకి ప్రజా సమస్యలపై దృష్టి లేదని ఆయన తెలిపారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా పలు సెక్షన్‌ల క్రింద కేసు నమోదు చేసి అరెస్టు చేయడం టిఆర్ఎస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా కాంగ్రేస్ పార్టీ ప్రవర్తిస్తుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులను టిఆర్ఎస్ కార్యకర్తలను హౌజ్ అరెస్టు చేసి ముందస్తుగా కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌కు తరలించడం సమంజసం కాదని అన్నారు. రాష్ట్రంలో నిరసన తెలిపే స్వేచ్ఛనను రాష్ట్ర ప్రభుత్వం కాలరాయడం ప్రభుత్వ నిరంకుశత్వ పాలనకు నిదర్శనమని తెలిపారు. అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్ నాయకులు గోవింద్ నాయక్, పాలెపు శ్రీనివాస్, బాబు, ఆదిరెడ్డి, భాస్కర్, గణేష్, కళ్యాణ్, చుక్కయ్య, అంకుస్, కుమార్, లింగమూర్తి, మహేస్, రాజు తదితరులు ఉన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

### ములుగు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు సిరికొండ బలరాం



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవవార్త :** బిజెపి సభ్యత్వ నమోదును లక్ష్యాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని శుక్రవారం నాడు గోవిందరావుపేట మండలం సభ్యత్వ ప్రముఖ్ కుమ్మరికుంట్ల సదానందం అధ్యక్షతన ముఖ్య అతిథిగా ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు సిరికొండ బలరాం పసర గ్రామంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిరికొండ బలరాం మాట్లాడుతూ, ఈ దేశాన్ని ప్రేమించే ప్రతి భారతీయుడు బీజేపి సభ్యత్వం తీసుకొని నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరుతూ, పసర గ్రామంలోని వ్యాపారస్థులను అభ్యర్ధించి సభ్యత్వసేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందరావుపేట మండలం ఇంచార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి శిలమంతుల రవీంద్రచారి, తక్కేలపెల్లి దేవేందర్ రావు, ఏనుగు రవీందర్ రెడ్డి, జినుకుల కృష్ణాకర్ రావు, కొత్త సుధాకర్ రెడ్డి, కె.విశ్వనాథ్, చౌగాని స్వప్న, విజయలక్ష్మి, అంతిరెడ్డి రమాదేవి, మెరుగు సత్యనారాయణ, రవిశంకర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యాక్షులు దుగ్గినేని భాను, రాజన్న నాయక్, మార్క్ సతీష్, రుద్రారం సురేష్, బద్ద మలసు రెడ్డి, తుకాని మధు, ముక్కల దేవేందర్, మూల రంగారెడ్డి, బంగాళా సోమిరెడ్డి, సునీల్, పసుపులేటి కిరణ్ సాబాజ్ చంద్రారెడ్డి, మద్దెల రాఘవేంద్ర, నిడుమోలు శ్రీనివాస్, చంద్రారెడ్డి, మద్దెల రాఘవేంద్ర, నిడుమోలు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, బాలు, మూడు తిరుమల్, లఘుపతి, సమ్మయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి

### ములుగు జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్




**గోవిందరావుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవవార్త :** యువత మత్తు పదార్ధాలు వాడితే జీవితం అంధకార మవుతుందని జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్ అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలో శుక్ర వారం నాడు మత్తు పదార్ధాల వాడకం వాటి చెడు ప్రభావాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, మత్తు పదార్ధాల వాడకం కారణంగా యువత ఎలా శారీరక, మానసిక ఆరోగ్యం కోల్పోతుందో వివరిస్తూ, మత్తు పదార్ధాలు వారి భవిష్యత్తును ఎలా చెడగొడతాయో స్పష్టంగా వివరించారు. మత్తు పదార్ధాల వాడకం వలన విద్యను వ్యక్తిత్వ వికాసాన్ని ప్రభావితం చేయడంతో పాటు, కుటుంబాలు సమాజంలోనూ అనేక సమస్యలకు దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. మత్తు పదార్ధాలు, మాదకద్రవ్యాలు మనిషి యొక్క మెదడు పైన విపరీతమైన ప్రభావాన్ని చూపిస్తాయని తద్వారా మనిషిలో అతి ముఖ్యమైన మెదడు పనిచేయకుండా పోతుందని అన్నారు. మత్తు పదార్ధాల ప్రభావం నుండి విద్యార్థులు దూరంగా ఉండటానికి సమాజం, తల్లిదండ్రులు, మరియు పాఠశాలలు కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ములుగు జిల్లాలో వివిధ పర్యాటక ప్రాంతాలు, అంత రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలు ఉండడంవల్ల ఇతర ప్రాంతాలలోని వ్యక్తులు గంజాయి తదితర మత్తు పదార్ధాలను జిల్లాలోనికి రవాణా చేస్తున్నా రని ప్రమాద ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ప్రిన్సిపాల్ అధ్యక్ష ప్రసంగంలో, మత్తు పదార్ధాల ప్రభావంపై అవగాహన కల్పించడం వలన విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని, ఈ కార్యక్రమం ద్వారా వారిలో సరికొత్త ఆలోచనలు కలిగించాలనే లక్ష్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ ఏ.నరేష్, రజని, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్

***గోవిందరావుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవవార్త :*** మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను స్థానిక పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేసి పసర పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుల దాటికి నిరసనగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నా పిలుపు మేరకు హైదరాబాద్ బయలు దేరుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని ఈ సందర్భంగా తెలిపారు. అరెస్టు చేసిన వారిలో పార్టీ నాయకులు పసర బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి సూడి సతీష్ రెడ్డి, ఊటుకూరు వెంకటరామయ్య, కడారి తిరుపతి, బండి నాగేశ్వరరావు, కడారి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.






# అన్నం పరబ్రహ్మా స్వరూపం

### ములుగు ఎస్సై వెంకటేశ్వర్ రావు

### మాజీ ఎంపీపీ గంధ్రకోట శ్రీదేవి సుధీర్



**ములుగు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** అన్నం పరబ్రహ్మం స్వరూపమని ములుగు ఎస్సై వెంకటేశ్వర్ రావు, ములుగు మాజీ ఎంపీపీ గంధ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన గణపతి వద్ద ములుగు మాజీ ఎంపీపీ గంధ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ములుగు ఎస్సై వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పదని, అన్నదానాన్ని వివిధ రకాల దానాలలో మహాదానం అంటారని అన్నారు. ప్రతి జీవికి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి కొన్ని ప్రాథమిక అంశాలు అవసరమన్నారు. జీవన ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి కొన్ని ప్రాథమిక అంశాలు అవసరమన్నారు. జీవన నాణ్యతను ప్రభావితం చేస్తున్న చేస్తున్నప్పటికీ, ఆహారం లేకపోతే జీవితమే లేదని అందుకే అన్నం పరబ్రహ్మం స్వరూపమని అంటారని తెలిపారు. సకల ప్రాణికి ఆహారం లేకపోతే ఏ ప్రాణి జీవించలేదన్నారు. నిత్య అన్నదానాలు మోక్షాన్ని పొందడంలో సహాయపడుతుందని, క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాలు చేస్తే జీవితంలో అన్ని రంగాలలో అపారమైన ప్రయోజనాలు పొందుతారని తెలిపారు.

# సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు

### డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్



**ములుగు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** పూర్వ ఎస్ఎఫ్ఐ పూర్వ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం దేవానికి తీరని లోటని ములుగు జిల్లా కమిటీ ఆయన సంతాపాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా మండల నాయకులు దీగొండ భరత్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ 1974 లో ఎస్ఎఫ్ఐ లో చేరిన సీతారాం ఏచూరి జెఎన్‌యు లో చేరి యూనివర్సిటీ సమస్యలపై పోరాడారు. ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరాగాంధీ ముందు ధైర్యంగా నిలబడి కొట్లాడారని, 1977,1978 వరుసగా 3 సార్లు జెఎన్‌యు విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారని గుర్తు చేశారు. 1984 లో జాతీయ అధ్యక్షునిగా పనిచేశారని, ఆ కాలంలో దేశంలో ఎస్ఎఫ్ఐ ఎన్ని నిర్బంధాలు ఎదుర్కొని బలమైన విద్యార్థి సంఘంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో విజయ బాహుట ఎగురవేసిందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు జన్ను దేవెందర్, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, మనోహర్, బన్నీ, సంపత్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# భయం గుప్పెట్లో ఏజెన్సీ...?

**కలకలం రేపిన ఛత్తీష్ఘడ్ ఇన్ఫార్మర్ల హత్యలు**

**ములుగుజిల్లాలో టార్గెట్లను అప్రమత్తం చేసిన పోలీసులు**

**రాజకీయ నాయకుల్లో గుబులు పుట్టిస్తున్న మావోల హెచ్చరిక**

**చీకటి పడిందంటే భయం ... భయం**

**అన్ని రాజకీయ పార్టీలో టెన్షన్ ... టెన్షన్**

**మేడారం, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** ఏజెన్సీ గ్రామాలు భయం గుప్పెట్లో కొట్టు మిట్టా డుతున్నాయి. ఇన్ఫార్మర్లు అంటూ అనుమానిస్తూ ఛత్తీష్ఘడలోని బీజాపూర్ జిల్లాలో ప్రజా కోర్టు నిర్వహించి ఇన్ఫార్మర్లు అంటూ అనుమానిస్తూ చెట్లకు ఉరి తీసి హతమార్చారు. వారి మెడలకు ఏడాది కాలంగా వారు ఏం పనులు చేశారో తెలుపుతూ పలు అంశాలను పొందు పరచడం ప్రజా కోర్టుకు వచ్చిన ప్రజలకు ఆశ్చర్యం వేసింది. ఈ సంఘటన ఛత్తీష్ఘడ్ రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో సైతం కలకలం రేపింది. మావోయిస్టు పార్టీ చాలా కాలానికి ఇన్ఫార్మర్లపై విరుచు కుపడటం చోటు చేసుకుంది. గతంలో కూడా ఒక మహిళలను ఇన్ ఫార్మర్ అంటూ తాను చేసిన తప్పులను ప్రజా కోర్టులో ఒప్పించి హతమార్చిన సంఘటన తెలిసిందే. ఆ సంఘటన నుండి ప్రజలు తేరుకోక ముందే మరొక ఇద్దరిని పట్టుకొని ఊరు బయటకు తీసుకెళ్లి చెట్లకు కట్టేసినట్లు తెలిసింది. చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలను పిలిపించి వీరిద్దరు చేసిన తప్పులను



ప్రజల ముందు ఒప్పుకోవడంతకో ఉరి తీసి హత్య చేశారు. ఈ సంఘటన అంతా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. మావోయిస్టు పార్టీ మళ్లీ పంజా విసరడంపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. ములుగు జిల్లాలో టార్గెట్లను పోలీసులు అప్రమత్తం చేశారు. రాజకీయ నాయకుల్లో మావోయిలు చేసిన హెచ్చరికలు గుబులు పుట్టిస్తుంది. చాలా కాలంగా పలు రాజకీయాలకు చెందిన ప్రజా ప్రతినిధులను టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. వారందరూ పల్లెలు వదిలి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని పోలీసులు సమాచారం పంపిపినట్లు తెలిసింది. చీకటి పడిదంటే భయం .. భయంగా ఉంటుంది. అన్ని రాజకీయ పార్టీలలో టెన్షన్ .. టెన్షన్ నెలకొంది. ఈ క్షణాన ఏం జరుగుతుందో తెలియకపోతుందంటున్నారు. ఏజెన్సీ గ్రామాలన్నీ భయం గుప్పెట్లో గడుపుతున్నాయి.

# ఏచూరి మరణం విద్యార్ధి లోకానికి తీరని లోటు

*రఘునాథపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*

సీతారాం ఏచూరి మరణం విద్యార్థి లోకానికి తీరని లోటు అని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్ది మోడల్స్కూల్లో మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి లవకుమార్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో కలిసి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరంభారత దేశ రాజకీయాల్లో సమకాలీన నాయకుల్లో అగ్రగణ్యుడు ఏచూరి అని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకొరకు ఎస్ఎఫ్ఐ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు గద్ద అనిల్, గొడుగు రమేష్, ముప్పిడి సాంబరాజు, అరుణ్, రమ్య,స్వాతి పాల్గొన్నారు.

**-ఏచూరికి విప్లవ జోహార్లు..:**

సీతారాం ఏచూరి చికిత్స పొందుత మరణించడంపట్ల శుక్రవారం సీపీఎం



మండలపార్టీ కార్యాలయం ముందు జెండాను అవగతం చేసి అనంతరం హైవే అండర్పాస్ బ్రిడ్జి ఆవరణలో ఆయన చిత్రపటానికి మండల కమిటీ నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాపసభకు సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేదార్ అధ్యక్షత వహించగా జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు మాట్లాడారు. కార్యక్రమంలో బీమగోని చంద్రయ్య, సింగారపు నరసింగరావు, చక్రపాణి, యాదగిరి,సాంబరాజు, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్లపై విద్యార్థులకు అవగాహన

*పాలకుర్తి, సెప్టెంబరు 13 (ప్రభాతవార్త :*



మండలకేంద్రంలో సీఐ గట్ల మహేందర్రెడ్డి ప్రగతి విద్యానిలయంలో ఆరునుంచి పదవ తరగతి విద్యార్థులకు సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మొబైల్ లింక్స్, ఆన్లైన్ గేమ్స్ ఆడకుండా జాగ్రత్తగా ఉండాలని, ఇంస్ట్రాగామ్, ఫేస్బుక్ లాంటి సామాజిక మాధ్యమాలలో ఫోటోలు, అప్లోడ్ చేయకూడదని, బయటనుంచి ఎలాంటి లింక్స్ గాని ఆన్లైన్ వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్కు రిప్లై ఇవ్వద్దన్నారు. ఈవిషయాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఇంటివద్ద తల్లిదండ్రులు, బంధువులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. పొరపాటున ఏదైన లింకు గానీ, వ్యక్తిగత డాటా ఇచ్చినా 24గంటల లోపు 1930నంబర్కు కాల్చేయాల్సిందిగా తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోషక విలువలున్న ఆహారం విధిగా తీసుకోవాలి

*గార్ల, సెప్టెంబర్13 (ప్రభాతవార్త:*



కిషోరప్రాయం బాలికలు ప్రతిరోజు పోషక విలువలు ఉన్న ఆహారంను విధిగా తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.సంపూర్ణ సూచించారు. పోషణమాసం కార్యక్రమంను పురష్కరించుకొని రోజువారి కార్య క్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఆశ్రమ బాలికల పాఠశాలలో రక్త హీనతపై బాలికలకు అవగాహన కార్యక్రమం చేపట్టి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు నిత్యం ఆహారంలో ఆకుకూరలు, పాలు, గ్రుడ్లు, వంటి పోషక విలువలు ఉండేవిధంగా ఆహారంను తీసుకోవాలని అన్నారు. విటమినులు, మాంసకృత్తులు, క్రొవ్వుపదార్థాలు, ఖనిజలవణాలు, పిండిపదార్థాలు శరీర పెరుగుదలకు దోహదపడటమే కాక ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడుతాయని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యఆరోగ్య, అంగన్వాడి సిబ్బంది ఏఎన్ఎం పార్వతి, తాళ్ళూరి పద్మ, గందసిరి సుజాత, కృష్ణకుమారి, ఉపాద్యాయ సిబ్బంది, బాలికలు, తదితరులున్నారు.

# బిఆర్ఎస్ మండల నాయకుల ముందస్తు అరెస్టులు

**గార్ల, సెప్టెంబర్13 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్రెడ్డిపై గురువారం హైదరాబాద్లో కాంగ్రెస్ శ్రేణుల అక్రమ దాఢిని నిరసిస్తు మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్రావు ఆందోళనకు ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం హైదరాబాద్ వెళ్తున్న బిఆర్ఎస్ మండల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్నాయక్, మాజీ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, పానుగంటి రాధాకృష్ణ, తాళ్ళూరి శ్రీనివాస్, బాణోత్ బాలు, యాకూబ్పాష, బండారి వెంకటేష్, తదితరులున్నారు.



# ఏటూరునాగారం వార్త

# బీఆర్ఎస్పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్

*రఘునాథపల్లి, దేవరుప్పుల, సెప్టెంబరు 13 (ప్రభాతవార్త :*



ఎమ్మెల్యే కౌశిక్రెడ్డి ఇంటిపై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు చేసిన దాడి నేపథ్యంలో బీఆర్ఎస్పార్టీ శుక్రవారం ఛలో గాంధీ నివాసానికి అంటూ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా రఘునాథపల్లి ఎస్ఐ డి.నరేష్ ఆధ్వర్యంలో మార్కెట్ వైస్చైర్మన్ ముసిపట్ల విజయ్, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్, నాయకులు బాలు, దుర్గాప్రసాద్, కుమార్, మహేందర్, రాకేష్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్స్టేషన్కు తర లించారు. అదేవిధంగా దేవరుప్పుల మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చింతరవి, మండలపార్టీ నాయకులు గండిపెల్లి యాకయ్య మాజీ సర్పంచ్ బానోతు గేమానాయక్, వర్రె మధు, జాటోతు ఆనంద్, నాయకులు బస్వ రమేష్, భూక్య మంజ్యు, మంత్రునాయక్, శీల తిరుమలేష్, లకావత్ బాపూజీ, వీరచారి, వాంకుడోతు దేవనాయక్, గుండె రమేస్, పందేర బోయిన మధు, మహ్మద్యాకూబ్పాషా తదితరులను స్థానిక ఎస్ఐ సృజన కుమార్ ఆధ్వర్యంలో ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్స్టేషన్కు తరలించారు.

# సీతారాం ఏచూరి మరణం సీపీఎం పార్టీకి తీరని లోటు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*



బచ్చన్నపేటలోని అతిథిగృహంలో సీపీఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభకు సీపీఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బండకింది బాలనారాయణ, రావుల రవీందర్రెడ్డి, మిన్నలపురం ఎల్లయ్య, రవీందర్ రెడ్డి, రామగళ్ల అశోక్, బైరగోని బలరాములు, అన్నెబోయిన శ్రీనివాస్,తాడెంరాములు,రాజు,సుధాకర్, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహ మండపాలకు బియ్యం వితరణ

**గార్ల, సెప్టెంబర్13 ప్రభాతవార్త:** గణపతి నవరాత్రులలో భాగంగా స్థానిక బిజెపి మండల కార్యదర్శి గుగులోత్ దేవా భారతి దంపతులు శుక్రవారం మండల కేంద్రంలోని విగ్రహ మండపాలకు అన్నదానం కోసం బియ్యం వితరణ చేశారు. మండల కేంద్రంలోని పుట్టకోట బజారులోని గణపయ్య మండపానికి 1క్వింటా బియ్యంతో పాటు పలు గణపయ్య విగ్రహ మండపాలను సందర్శించి పూజలలో పాల్గొని 25కేజీల బియ్యంను కమిటి సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో కమిటి నిర్వహకులు కోటేష్, పెద్దలు, తదితరులున్నారు.



# సఖీ కేంద్రం బాధితులకు ఆలంబనగా నిలవాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



సఖీ కేంద్రం బాధితులకు ఆలంబనగా నిలవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సఖీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్యతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా సఖీ కార్యాలయంలో అన్ని గదులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సఖీ కార్యాలయంలో కొనసాగుతున్న సేవలు, బాధితులు, కేసుల వివరాలు, బాధితులకు వసతి కల్పన కేసుల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న కేసుల తదితర వివరాలను సఖీ కేంద్ర నిర్వాహకురాలును అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సఖీ సేవలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మొక్కలు నాటారు. సఖీ కేంద్రం వెనకాల నిర్మాణంలో ఉన్న చైల్డ్‌హోమ్ భవనాన్ని తనిఖీ చేశారు. సఖీ కేంద్రం భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరగా మంజూరు చేస్తామని తెలిపారు. సఖీ కేంద్రం ద్వారా బాధిత మహిళలకు మెరుగైన సేవలు అందించాలని బాధితుల కేసుల పరిష్కారంలో చొరవ చూపి సత్వర న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. జిల్లాలో సఖీ కేంద్రం ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సేవలను విస్తరించి బాధితులకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ సఖీ కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో సిడిపిఓ అవంతి, సఖీ కేంద్ర నిర్వాహకురాలు గాయత్రి, సోషల్ కౌన్సిలర్ మాధవి, అకౌంటెంట్ కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 108 ప్రసాదాలతో ఘనంగా పదో వార్డులో గణపతికి పూజలు



**నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** నర్సంపేట నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలో గల పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో విఘ్నేశ్వరుని పూజ కార్యక్రమంలో భాగంగా గణపతికి ఇష్టమైన 108 ప్రసాదాలతో వార్డులోని మహిళలు,కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్,పోచమ్మ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే ఘనంగా జరిపించారు.కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ గణపతికి ఇష్టమైన 108 ప్రసాదాలతో చాలా ఆనందముగా ఉన్నదని తెలియజేశారు.నర్సంపేట నియోజకవర్గంలోని ప్రజలందరూ ప్రత్యేకముగా పదో వార్డు ప్రజలు ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని,ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో వ్యాపారంలో,విద్యలో ప్రతి ఒక్కరూ రాణించాలని ఎటువంటి విఘాతము కలుగకుండా ఆ విఘ్నేశ్వరుని కోరుకొని ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని సహకరించిన వార్డులోని మహిళను యువతను కౌన్సిలర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో తాల్లపెల్లి కళ్యాణి,నాగిశెట్టి ప్రణీత, ఎదురబోయిన రమ, మౌనిక, అదర్సండే రమాదేవి, రావిళ్ల పద్మజ, సుమితి, దూసరి సంపూర్ణ, పసునుగొండ మానస, కటకం రాజకళ, తౌటం వెన్నెల, బొల్లా సుమ, కోటేశ్వరి, మౌనిక, సరోజన, వసంత, కోకిల, లక్ష్మీదేవి, పద్మ,మరియు వార్డులోని ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు తప్పించుకునే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



**హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:** భవన నిర్మాణ రంగంలో కార్మికుల వెల్ఫేర్ బోర్డు రక్షించాలని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని శుక్రవారం హన్మకొండలోని యూనివర్సిటీ రోడ్, డబ్బాల,కుడలి ప్రాంతంలో ఏఐటియుసి హన్మకొండ జిల్లా సమితి గుంటి రాజేందర్ అధ్యక్షతన కార్మికులచే సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఏఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి హాజరై మాట్లాడుతూ తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తూ ఉన్న ప్రమాద మరణం సహజ మరణం శాశ్వత అంగవైకల్య వార్ధిక అంగవైకల్యం ఈ సంక్షేమాల పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవడమే అని నిర్ణయాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అన్నారు.ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు గుంటి రాజేందర్, పూజారి అమూర్తయ్య, దొడ్డెల రవి, దుంపల రవి, రమేష్, గాండ్ల రవి, నూటేంకి కుమారస్వామి, రాజయ్యతదితరులు పాల్గొన్నారు.

# అక్షయ దరణి చిట్‌ఫండ్ డైరెక్టర్ రంజన్‌రెడ్డి అరెస్టు



**ప్రభాతవార్త- సుబేదారి:** చిట్టి డబ్బులను డిపాజిట్లుగా మార్చుకొని డిపాజిట్‌దారులకు చెల్లించకుండా మోసం చేసిన అక్షయ దరణి చిట్‌ఫండ్ డైరెక్టర్ రంజన్‌రెడ్డిని అరెస్టు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి, సుబేదారి ఎస్ఐ శ్రీకాంత్ విలేకరులకు సమావేశంలో వెల్లడించారు. రంజన్‌రెడ్డి హనుమకొండ అనే వ్యక్తి అక్షయ దరణి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ పెట్టుకొని అందులో 25 లేదా 50మంది చొప్పున చిట్టీ సభ్యులను ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి, వారి వద్ద నుండి ఏజెంట్ల ద్వారా చిట్టి డబ్బులు వసూలు చేసి తన కంపెనీలో చిట్టి వేయండి ఒక సంవత్సరంలో ఇంట్రెస్ట్‌తో సహా ఎక్కువ డబ్బులు ఇస్తామని మాయమాటలు చెప్పగా, ఆ మాటలను నమ్మి 2018 సంవత్సరంలో ఆచిట్ ఫండ్‌కి బక్కి దిగంబరరావు అను వ్యక్తి 10లక్షలు, 15లక్షలు, రూపాయలు అలాగే అతని భార్య అయినా బక్కి మంజుల పేరున 25లక్షల రూపాయలు చిట్టిగా వేసి నెలవారిగా డబ్బులు చెల్లించారు. దాంతో మొత్తం 50లక్షల రూపాయలు కాగా 20లక్షల రూపాయలు ఇచ్చి మిగతా 30లక్షల రూపాయలు మా చిట్‌ఫండ్ నందు డిపాజిట్ చేయండి మీకు 18 శాతం ఇంట్రెస్ట్‌తో ప్రతి నెల వాయిదాల రూపంలో చెల్లిస్తాని లేనిపోని ఆశలు కల్పించి అతడు చెప్పిన మాయమాటలను నమ్మి బక్కి దిగంబరరావు, అతని భార్య మంజుల పేరు మీద 30,00,000 రూపాయలను డిపాజిట్ చేసినాడు. ఇందుకు గాను ఫిర్యాదికి మొత్తంగా 32,92,500 ఇవ్వవలసి ఉంది. కానీ పైన తెలిపిన సంస్థ యజమాని కేవలం 16,70,625 రూపాయలు మాత్రమే చెల్లించాడు మిగతా 16,21,875 రూపాయలు ఇవ్వకుండా భక్కి దిగంబరరావును, అతని భార్య మంజులను మోసం చేశాడని ఫిర్యాదు అందగా సుబేదారి ఎస్ఐ శ్రీకాంత్ పచ్చిక నిరంజన్‌రెడ్డిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించారు.

## సీతారాం ఏచూరికి వరంగల్ బార్ అసోసియేషన్ ఘన నివాళి




**హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:** ప్రముఖ కమ్యూనిస్టు,సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి జేఎన్‌యూ పూర్వ విద్యార్థి నేత సీతారాం ఏచూరికి వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ హాల్లో ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ పీడిత,తాడిత అణగారిన వర్గాల వైపు నిలబడి గొంతుకై ఎలుగెత్తిని వామపక్ష యోధుడు ఏచూరి అని కొనియాడారు.కార్మికుల కోసం కర్షకుల కోసం నిరంతరం పోరాటాలు చేసిన యోధుడని,ఏచూరి మరణం వామపక్షాలకు తీరని లోటని అన్నారు.విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో అడుగుపెట్టిన దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా జాతీయ రాజకీయాలలో ఆయన క్రియాశీలంగా వ్యవహరించారని గుర్తు చేశారు.దేశ రాజకీయాలలో చరిత్ర సృష్టించిన మహా నాయకుడు ఏచూరి అని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, హన్మకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లాడే రమేష్, బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ నబీ, న్యాయవాదులుగంజి గణేష్, కొత్తపెల్లి చిరంజీవి, సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ, షేక్ రఫీ, అరుణతో పాటు రాజు, విక్రం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించనున్న తనిఖీ బృందాలు



**పర్వతగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో 16వ విడత సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం గౌరవ ఎంపిడివో మాలోతు శంకర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మండలంలోని 33 గ్రామ పంచాయతీలలో 1.4.2023 నుండి 31.3.2024 వరకు ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు అన్నింటినీ తనిఖీ చేస్తారని శనివారం నుండి తనిఖీ బృందాలు గ్రామాలకు వచ్చి ప్రతి గ్రామంలో 3 నుండి 4రోజులు గ్రామంలోనే ఉండి పనులను పరిశీలించడం జరుగుతుందని టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు సామాజిక తనిఖీ బృందంనకు సహకరించి అన్ని పనులను తనిఖీ చేయించుకో వాలని తెలిపారు.ఈ సమావేశంలో ఎంపిడివో మాలోతు శంకర్ నాయక్, ఎంపిఓ పాక శ్రీనివాస్, ఎస్‌టిఎం సాయి జ్ఞానేందర్, ఎస్‌ఆర్‌పి చెన్నకేశవులు,ఏపిఓ సుశీల్ కుమార్, ఈసి రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, డిఆర్‌పిలు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలు, ప్రజలను కలవనివ్వరా

- పోలీసుల నిర్బంధంలో దాస్యం వినయ్‌భాస్కర్

**ప్రభాతవార్త- బాలసముద్రం:** పార్టీ ఫిరాయింపులు, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడి, మాజీ మంత్రులు, అరెస్టులు, నిర్బంధాలు, వారి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుకు నిరసనగా, బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న క్రమంలో దాస్యం వినయ్‌భాస్కర్‌ని పోలీసులు అడ్డుకునే యత్నం చేశారు. ఈ క్రమంలో వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, ప్రజలను కలవనివ్వరా అని పోలీసులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలోకి వచ్చే వారి వివరాలు ఎందుకు తీసుకుంటున్నారని, పార్టీ కార్యాలయం గేట్లను ఎందుకు మూసివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కొద్ది సేపు పోలీసులకు పార్టీ శ్రేణులకు వాగ్వాదం జరిగింది.



# అభియోగాలు అవాస్తవం

**ఈఓ శేషు భారతి వివరణ**

**వార్త కథనానికి స్పందన**

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

తనపై వచ్చిన అభియోగాలు అవాస్తవమని భద్రకాళి ఆలయ ఈవో శేషు భారతి వివరణ ఇచ్చారు. శుక్రవారం పత్రికల్లో తనపై అభియోగాలు మోపుతూ రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు మండల భూపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు, మడిపల్లి నాగరాజు గౌడ్, ఎస్.రాజు, సూరం రాజేందర్ రెడ్డిలు వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ వార్తలు సత్యదూరమైనవి ఆమె ఖండించారు. ఆలయ ప్రాంగణంలో ఉచిత పాదరక్షల స్థానము దేవస్థానం వారు, దేవస్థానం ఉద్యోగులు ఎవరిని నియమించలేదని, ఆలయానికి వచ్చే భక్తులు వారి స్వీయరక్షణ బాధ్యతపై పాదరక్షలు విడిచే స్థానం కేటాయించబడిందని, కొంతమంది సేవా దృక్పథంతో భక్తుల పాదరక్షలకు కావలి కాచే తప్ప అందులో దేవాలయం వారికి ప్రమేయం లేదని పేర్కొన్నారు. కొంతమంది భక్తులు భిక్షుకుల వదనద విడిచి వెళతారని, వారికి పాదరక్షల బాధ్యత అప్పజెప్పుతారని, పలు



విధాలుగా ఎవరికి వారే ఏర్పాటు చేసుకుంటారని, ఆ పద్ధతిలో భక్తులందరూ కోరిన దరిమిలా ఆయానికి వచ్చే భక్తుల చెప్పుల రక్షణకు టెండర్ పెట్టబడలేదన్నారు. టెండర్ పెట్టకుండా ఉచిత పద్ధతి ప్రవేశపెట్టబడిందన్నారు. కాబట్టి ఈ అభియోగం కేవలం ఉద్దేశపూర్వకంగా చేశారని వాపోయారు. కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే లైసెన్సు ఈ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్ నిర్వహించిందని, టెండర్ ద్వారా కొబ్బరి నీళ్ల, అమ్ముకుంటున్నట్టు వచ్చిన ఆరోపణలపై వివరణ ఇస్తూ కొంతమంది భక్తులు కోరిక మేరకు సీసాల్లో పట్టి ఇవ్వడం జరుగుతుందని, ఏభక్తులను డబ్బులు డిమాండ్ చేయడం లేదని, నీళ్ల పట్టి ఇచ్చిన వ్యక్తికి కొందరు పది రూపాయలు, 20 రూపాయలు ఉదారంగా ఇస్తున్నారే తప్ప తమ ఉద్యోగులు ఎవరిని నుంచి డబ్బులు డిమాండ్ చేయడం లేదని టెండర్‌దారులు సమాధానం ఇచ్చారు. దేవస్థానంలో మొక్కుబడి కానుకల కింద అమ్మవారికి సమర్పించే వస్తువులైనా, వేలం పాట నిర్వహించ వలనే హైకోర్టు ఉత్తర్వుల మేరకు భక్తుల సమర్పించే చీరలు, కానుకలు సేకరించి తీసుకునే హక్కు ఈ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్ నిర్వహించబడి హెచ్చు పాటదారయిన టెండర్‌దారుకు భద్రకాళి దేవస్థానంలో అమ్మవారికి వచ్చిన చీరలు, కానుకలు యావత్తు సేకరించుటకు లైసెన్సు ఇవ్వబడిందని తెలిపారు. దేవస్థానమునకు గాని, ఆలయ ఉద్యోగులకు గాని ఈ చీరల వ్యవహారంపై ఎలాంటి ప్రమేయం ఉండదని, దేవస్థానం జోక్యం చేసుకోదని తెలిపారు. తనపై సత్యదూరమైన అభియోగాలు చేయడమే కాక, తనపై వ్యక్తిగత ద్వేషం పెంచుకుని ద్రోహం చేసే ఉద్దేశంతో చేసినవి అన్నారు. కొందరు పనిగట్టుకుని చేస్తున్న అభి యోగాలు ఆలయ ప్రతిష్ఠను భంగ పరుస్తున్నందున వివారణ వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు.



## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మేయర్ ప్రత్యేక పూజలు

**కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం**

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



హన్మకొండ నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయంలో గల సర్వ మంగళ గిరి వినాయక ఆలయంలో గణ పతి నవరాత్రి ఉత్సవాల సం దర్భంగా ఏర్పా టు చేసిన మండపం వద్ద గణనాథునికి నగర మేయర్ గుండు సుధారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బల్దియాకు చెందిన హన్మకొండ కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదానంలో మేయర్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, బల్దియా ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర రాజయ్య, కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షులు రాజారావు, సెక్రటరీ ఆదిల్ అహ్మద్, సభ్యులు మొహమ్మద్ ఖాజా పాషా, కర్రు రమేష్,అమీర్, మాధవ శంకర్, గొలును సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుని ఆశీర్వచనాలు పొందిన ఎస్ఐ శ్రావణ్‌కుమార్

రాయపర్తి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :

రాయపర్తి మండల కేంద్రంలో కనకమగడ్డ ఏరియాలో రాయపర్తి ఎస్ఐ కె.శ్రావణ్‌కుమార్ గణపతి ఉత్సవాలలో పాల్గొని గణనాథుడి ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం మండపంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో ఎస్ఐ పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీలు చెరువుల్లో ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్దల నడుమ నిమజ్జనం చేయాలని సూచించారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు




హసన్ పర్తి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:

భారత రాష్ట్ర సమితి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడికి నిరసనగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా ముందస్తుగా 66వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి హసన్ పర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. అరెస్టు అయిన వారిలో 66వ డివిజన్ పార్టీ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి వికృతమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని, ఇందులో భాగంగానే ప్రతిపక్ష నాయకులపై దాడులు చేస్తున్నాడని, అక్రమ అరెస్టులను రేవంత్ రెడ్డి సర్కారుకు వెన్నతో పెట్టిన విద్యని ఈ ప్రభుత్వ పరిపాలనను ప్రజలు గమనిస్తున్నారు. అరెస్ట్ అయిన వారిలో స్థానిక నాయకులు డివిజన్ ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్, దీకొండ బిక్షపతి, గొరిశెట్టి కృష్ణమూర్తి, ఆరేపల్లి శ్రావణ్, గుండ మీది విజయ మోహన్, వేల్పుల తిరుపతి, నల్ల కిరణ్, ఆకుల ప్రభాకర్, చంద్రకర్ రెడ్డి, దాడి నాగ రాజు, మొట్టె గణేష్, పోరండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశంలో సూర్యుడికి సమీపంలో మరో వెలుగు

గార్ల, సెప్టెంబర్13 ప్రభాతవార్త:



సూర్యుడు అస్తమించబోతున్న సమయంలో సాయంత్రం సమయంలో ఆకాశంలో సూర్యుడికి సమీపంలో మరోనక్షత్రం చిన్నపాటి వెలుగు ప్రత్యక్షం కావడం అందరిని సంబరమాశ్చర్యంలో మునిగారు. సాయాంకాల సమయంలో ఎన్నడు లేని చూడని విధంగా సూర్యుడికి సమీపంలో మరో గ్రహమో, నక్షత్రమో తెలియదు కాని వెలుగును చిమ్మడం పలువురు తమ సెల్‌ఫోన్‌లో వీడియోలు, ఫోటోలకు పనిచెప్పి అబ్బుర పరిచిన దృశ్యాలను భంధించి ఆసక్తిగా తిలకించారు. ఆకాశంలో కొంత సమయం వరకు దృశ్యం కనిపించడం చూస్తు ఆనందం వ్యక్తపరిచారు.

## బీఆర్ఎస్ నాయకులు అక్రమ అరెస్టులు



ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండలంలోని బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టును బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్ మాట్లాడుతూ.. నిర్బంధాలతో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తున్నారని, నిజాన్ని నిర్భయంగా శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి మాట్లాడితే ఇంటిపై దాడి చేయ్యడం ఏయమైన చర్య అన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులను తెలంగాణ ఉద్యమంలో ఎన్నో చూసాం అనినియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు వినయ్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్‌తో పాటు సింగిల్ విండో అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కడారి రాజు, బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోడిశాల వినయ్ కుమార్, మండల యూత్ అధ్యక్షుడు కొమ్మిడి మైపాల్ రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షుడు పైడిపల్లి కిరణ్, ఎంకే యాదవ్, చిట్టి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*జనగామ టౌన్, సెప్టెంబరు 13 (ప్రభాతవార్త) :*



జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌లో జనగామ జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ల్యాబ్ నిర్వహణ, ల్యాబ్‌లో రక్తపరీక్షల నిర్వహణ ప్రక్రియ, రోగుల నమోదు వివరాలను తదితర అంశాలను వైద్యసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి పరిధిలో ఉన్న ఆయా ప్రాథమిక, సామాజిక ఆరోగ్యకేంద్రాల నుంచి ప్రతీ రోజు దాదాపుగా 700వైద్య నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన నమూనాలు సేకరించి ఈ టీ-డయాగ్నొస్టిక్ హబ్‌కు అందచేస్తున్నట్లు వివరించారు. రోగులనుంచి సేకరించిన ఈ శాంపిల్స్ తిరస్కరణకు గురికాకుండా వందశాతం ఫలితాలు ఇవ్వాలన్నారు. రక్తనమూనాలు సేకరించిన వ్యక్తి ఫోన్ నంబర్లను పక్కాగా రిజిస్టర్ చేయాలని, శాంపిల్స్ గల్లంతు కాకుండా పకడ్బందీగా వాటిపై నంబరింగ్ వేయాలని, సిబ్బందికి రోస్టర్ నంబర్లు కేటాయించాలని, బయో మెడికల్ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ పారవే యకూడదని, ఎప్పుటికప్పుడు ల్యాబ్‌లో పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట డీఎంహెచ్‌వో రవీందర్‌గౌడ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ గోపాల్‌రావు, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ మధుసూదన్, ప్యాథలజిస్ట్‌లు, బయెకెమిస్ట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ప్రతీవారం డ్రై డే నిర్వహించాలి

**- జ్వరాలపట్ల అశ్రద్ద వహించవద్దు**

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రతీ వారం తప్పనిసరిగా ఫ్రైడే ను డ్రై డేగా నిర్వహించి ఇండ్లలో, చుట్టుపరిసరాల్లో చెత్తాచెదారం తొలగించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఫ్రై డే డ్రైడే కార్యక్రమాన్ని పురస్కరించుకుని లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామపంచాయతీలో పర్యటించి పారిశుధ్యం మెరుగుకోసం చేపడుతున్న కార్యక్రమాలను సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ కలిసి సందర్శించి పర్యవేక్షించారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఇండ్లలో కొబ్బరిబొండాలు, పాతటైర్లు, పనికిరాని కూలర్లలో ఇతర వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, పనికిరాని వస్తువులను తొలగించాలన్నారు. శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టిపెట్టి పరిసరాలను పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని, తోటివారికి అవగాహన కల్పించాలన్నారు.

**- మున్సిపల్ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష..:**

జనగామ మున్సిపాలిటీలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మున్సిపల్ కమిషనర్‌తో కలిసి సెక్షన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్యంపై నిరంతరం దృష్టిపెట్టి మెరుగుపర్చాలని, జిల్లాకేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదురుగా వనమహోత్సవంలో మొక్కలు నాటాలని, అదేవిధంగా హరితవనం పెంచాలన్నారు. వార్డుల్లో చెత్త తొలగింపు నిరంతరం కొనసాగాలని, అపరిశుభ్రత లేకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, మురుగు కాల్వల్లో ఆయిల్‌బాల్స్ వేయించాలని, ఫాగింగ్ చేపట్టాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో, ఎంపీవో, మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## ఎస్‌ఎస్‌ఎఫ్పీ కార్యనిర్వహణపై అవగాహన సదస్సు

**- పౌష్టికాహారలోపం ఉన్న పిల్లలపై ప్రత్యేకశ్రద్ద వహించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలపట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సీడీపీఓలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లతో ఎస్‌ఎస్‌ఎఫ్పీ (సూపర్వైజర్ సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం) కార్యనిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లలో టీచర్లు పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి ప్రతీ పదిహేను రోజులకోసారి సరైన పద్ధతిలో బరువులు, ఎత్తు కొలతలను తీసి ఆన్‌లైన్‌లో సరైన విధంగా నమోదు చేయాలని, ఆశాలు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్త్‌సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో తల్లిదండ్రులకు చిన్నారుల స్థితిని తెలియచేయాలన్నారు. అదేవిధంగా పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉన్న పిల్లలను ఎన్‌ఆర్సీకి రిఫర్ చేయాలని, చిన్నారులు సాధారణ స్థితికి వచ్చేంత వరకు పర్యవేక్షణ చేయాలని, పౌష్టికాహార లోపం కొద్దిగా ఉన్న పిల్లలు అంగన్‌వాడీ సెంటర్‌లో బాలామృతం ప్లస్ న్యూట్రిషన్ సంబంధించిన బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఈక్రమంలో హెల్త్, మహిళా విభాగం సమన్వయంతో పనిచేయాలని, అలాగే ఆర్బీఎస్కె బృందాలు ప్రతీనెలా పిల్లల బరువులను చూస్తూ పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలకు సరైన వైద్యపరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ ప్రతీ సెక్టార్ సమావేశంలో పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలపై ఆరాతీయాలని, వారి స్థితి వివరాల నివేదికను అందచేయాలన్నారు. అవగాహన సదస్సులో సీడీపీవోలు రమాదేవి, ఫ్లొరెన్స్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్, హెల్త్ సూపర్వైజర్లు, జుడాలు, ఆన్‌లైన్‌యాప్ ట్రైనర్ జిల్లా కోఆరినడనేటర్, మహేష్, రాజశేఖర్, లక్ష్మీనారాయణ, సోమయ్య, శ్రీకాంత్, స్రవంతి పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

*తరిగొప్పుల, సెప్టెంబరు 13 (ప్రభాతవార్త) :*



టీపీటీఎఫ్ తరిగొప్పుల మండలం నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా కొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మనుక సంపత్, ఉపాధ్యక్షులుగా జయేందర్, ఖాదర్‌పాషా, నాగరాణి, కార్యదర్శులుగా బైరి సరిత, దయాకర్‌బాబు, పుర్మ ఎల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కెరీర్ ఎదుగుదలకు నైపుణ్యం అవసరం

**- విద్యార్థులు వినూత్న పరిశోధనలు ప్రారంభించాలి**

**- ప్రొఫెసర్ బిద్యధర్ సుబుది**

*జనగామ టౌన్, సెప్టెంబరు 13 (ప్రభాతవార్త) :*



విద్యార్థులు విజయవంతమైన కెరీర్ ఎదుగుదలకు నైపుణ్యం అవసరం అని నిట్ వరంగల్ డైరెక్టర్, ప్రొఫెసర్ బిద్యధర్ సుబుది సూచించారు. గ్రామీణ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల విద్యా అవసరాలను తీర్చడం కోసం ఉత్తర తెలంగాణలో స్థాపించబడిన కళాశాలలో ఒక్కటైన క్రీస్తుజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (సీజెఐటీ) జనగామ వరంగల్ (డయాసిస్) మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం 22వ గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఈసందర్భంగా జరిగినకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిట్ వరంగల్ డైరెక్టర్, ప్రొఫెసర్ బిద్యధర్ సుబుది హాజరై మాట్లాడుతూ వైట్ బ్రదర్స్ ఆదర్శప్రాయమైన ఉదాహరణను అనుకరించాలని ఆశాజనక, వ్యవస్థాపక ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌లకు ఉద్బోదించారు. గ్రాడ్యుయేట్‌లను ఉత్తీర్ణత సాధించాలనే అభిరుచి స్ఫూర్తితో మిషనరీగా ఉండాలని, అది చేపట్టడంలో దేశభక్తి ఉండాలని, అదేవిధంగా విజయవంతమైన కెరీర్ ఎదుగుదలకు నైపుణ్యం ఎంతో అవసరం అని తెలియచేశారు. అనంతరం గౌరవ అతిథి రెవ.ఫాదర్ ఆగస్టీన్‌రెడ్డి మాట్లాడుతూ ఉత్తీర్ణులైన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌లు సైన్స్ అండ్ టెక్నాలజీ మూలాలను బలోపేతం చేయడానికి విలువ జోడించడం, వినూత్న పరిశోధనలను ప్రారంభించాలని కోరారు. రెవ.ఫాదర్ డి.విజయపాల్‌రెడ్డి కళాశాల విజయాలకు సంబంధించిన 2019-23 సంవత్సరాలకు గాను 281మంది ఉత్తీర్ణులైన గ్రాడ్యుయేట్‌ల జాబితాను తయారుచేశారు. పరిశోధన కార్యకలాపాలు, అకాడమిక్ సెమినార్, విద్యాప్రపంచాన్ని సందడిచేస్తున్నాయని, అర్థవంతమైన వనరులతో కూడిన అభ్యసన స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సిబ్బంది, విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ప్రతీ విభాగం వారీగా టాపర్లకు పతకాలు అందచేశారు. 2019-23అకాడమిక్‌కు సంబంధించిన సివిల్ డిపార్ట్‌మెంట్‌లో అత్యుత్తమ ఔట్‌గోయింగ్ విద్యార్థి జి.క్సేవేర్‌రెడ్డిని ప్రముఖులు అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, కమిటీ కోఆర్డినేటర్ ఏఎస్.రావు, ఆజం, స్వప్న, యాకూబ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

*తరిగొప్పుల, సెప్టెంబరు 13 (ప్రభాతవార్త) :*



మండలకేంద్రంలోని స్థానిక రైతు వేదికలో పలు గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెందిన 20చెక్కులను రెవెన్యూ అధికారులు శుక్రవారం పంపిణీచేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంఆర్ఐ రవీందర్, లబిధదారులకు చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

*పాలకుర్తి, సెప్టెంబరు 13 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ ఆహ్వాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డికి గజమాలతో సత్కరించారు. అనంతరం చౌరస్తా నుంచి ఫంక్షన్‌హాల్‌కు ర్యాలీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో విజయం సాధించేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి సమక్షంలో పాలకుర్తి తాజామాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పాలకురినత మాజీ ఎంపీటసీఈ ఎడవెల్లి పురుషోత్తం, శాతాపురం మాజీ ఉపసర్పంచ్ మారజోడు సంతోష్, పాలకుర్తి దేవస్థానం మాజీ డైరెక్టర్ గూడూరు గ్రామానికిచెందిన చిక్కుడు రాములు, వల్మిడి గ్రామానికిచెందిన ఉద్యమకారుడు చెరుకు ప్రభాకర్, దేవరుప్పుల మండలం కోలుకొండ తాజామాజీ సర్పంచ్ కుర్నాల రవితోపాటు మండలంలోనఇ పాలకుర్తి, శాతాపురం గూడూరు, వల్మిడి, నర్సింగపురం గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు 500మంది ఆయా పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీలో ఝాన్సీరెడ్డి సమక్షంలో చేరారు. ఈసందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యకర్తలు అందరూ ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హనుమండ్ల తిరుపతిరెడినడ, రాపాక సత్యనారాయణ, నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి రాఘవరావు, కాకిరాల హరిప్రసాద్, విజయాపాల్‌రెడ్డి, నల్ల శ్రీరాములు, నాయకులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు

## - బిఆర్‌టియు భవన నిర్మాణ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్

*నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



భవన నిర్మాణ కార్మికులకు కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వరాదని బిఆర్‌టియు భవన నిర్మాణ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ అన్ని కార్మిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు ఏర్పడిన నాటి నుండి అనేక వేల మందికి 8 రకాల సంక్షేమ పథకాలను వెల్ఫేర్ బోర్డు అందించిదని ఈ రోజు వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలను బోర్డు ద్వారా కాకుండా ప్రైవేట్ ఇన్సురెన్స్ కంపెనీలకు అప్పచెప్పాలని చూడడం దారుణం అన్నారు. బోర్డులోని వేలకోట్ల రూపాయలు జమ అవుతున్న కార్మికులకు ఆ డబ్బులను ఖర్చు చేయకుండా వెల్ఫేర్ బోర్డు కార్మిక శాఖ రాష్ట్ర ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సంక్షేమ పథకాలను పెంచకుండా కార్మికులకు పూర్తిస్థాయి భీమాలు అందజేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఉన్న సంక్షేమ పథకాలను నీరుగారిచే విధంగా బోర్డు అధికారులు ఈ ప్రభుత్వం చూస్తున్నారని బోర్డులోని ఉన్న డబ్బులు కార్మికుల కోసం కాకుండా ఆఫీస్ ఆర్భాటాలు కోసం ఖర్చు చేస్తున్నారని అందులో భాగంగానే 100కోట్ల రూపాయలు ఆఫీసు నిర్వహణ కోసం వెల్ఫేర్ బోర్డు నుండి తీయడం దారుణమన్నారు. ఈ నెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను అదేవిధంగా ఈ నెల 23న ఛలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ఆందోళనకు రాష్ట్రంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరి లక్ష్మినారాయణ, సిఐటియు జిల్లా నాయకులు కందికొండ రాజుఉ, ఏఐఎఫ్టియూ జిల్లా నాయకులు కుమార్, బిఆర్‌టియు నాయకులు నేరెళ్ల భిక్షం, మహిళా రాజు, రాజశేఖర్, కుమార్, రాజేందర్, గరికపాటి రామ్మోహన్, విరసారపు రాజకుమార్, అక్కడి అనిల్ కుమార్, చెరుకు సంపత్, రవి, సత్యం, రాజు, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ప్రమాదాల నివారణకై రక్షణ కవచాలు

*నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



గీత కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా నివారించడానికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాల అందిస్తున్నదని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట మండలం సర్వాపురం గ్రామం రేణుక ఎల్లమ్మ వద్ద గల తాటి వనంలో సంఘం అధ్యక్షులు శీలం వీర్నన గౌడ్ అధ్యక్షతన డివిజన్‌లోని 6 మండలాలకు చెందిన గీత కార్మికులకు రక్షణ కిట్లపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రక్షణ కిట్లు ధరించడం ద్వారా ప్రాణాపాయం ఉండదన్నారు. ప్రతి గీత కార్మికుడు ట్రయినర్లు చెప్పిన సూచనలు పాటించి శిక్షణ పొందాలని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. సొసైటీ సభ్యకులు మాత్రమే కాకుండా ఏజెన్సీ గీత కార్మికులకు కూడా కాటమయ్య రక్షణ కవచాలు ప్రభుత్వం అందించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆబకారిశాఖ సిఐ, నరేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మొదటి విడత డివిజన్‌లోని 33మంది గీత కార్మికులకు రక్షణ కిట్లు మంజూరు చేసిందన్నారు. రెండో విడత మరో 50 మంది గీత కార్మికులకు కిట్లు మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారి ఎషనఐ ఆర్ రాజయ్య, బీసీ వేల్ఫేర్ అధికారులు భాస్కర్, నరేందర్, ట్రైనర్లు తాళ్లపెల్లి నర్సయ్య గౌడ్, నరేష్, ప్రవీణ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, గంధసిరి సంబరాజ్యం గౌడ్, సురేష్ గౌడ్, నాగయ్య గౌడ్, రమేస్ గౌడ్, మనోహర్ గౌడ్, సమ్మయ్య గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేసిన పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

*నెక్కొండ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



నెక్కొండ మండలం దిక్షకుంట గ్రామంలో దళితులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సీడీఎఫ్ నిధులనుండి 5లక్షల రూపాయలతో కమ్యూనిటీ భవనం మంజూరు చేశారు. శుక్రవారం కమ్యూనిటీ భవనానికి పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుసుమ చెన్నకేశవులు, చల్ల శ్రీపాల్ రెడ్డి, రావుల మహిపాల్ రెడ్డి, దీక్షకుంట పార్టీ అధ్యక్షుడు మెరుగు కుమార్ స్వామి, గ్రామ కాంగ్రెస్ నాయకులు పులి నవీన్, రాంబాబు, కిరణ్, భిక్షపతి, జమండ్ల రంజిత్, కారు కరుణకార్, కారు పెద్ద నర్సయ్య, కారు పర్షల పొనకంటి ఏసు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మంపేటలో ఉచిత వైద్య శిబిరం

*దుగ్గొండి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 83మందికి అన్ని రకాల పరీక్షలు చేశారు. 12మంది రక్త పూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌రాజ్ మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. ఈ వర్షాకాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కల్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. మన ఇంటి చుట్టు పగిలిన పెంకులు సీసాలు, కొబ్బరి చిప్పలను టైరుముక్కలను ఉంచవద్దన్నారు. గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అనంతరం బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గారాణి, సిహెచ్‌వో సలోమి, పిహెచ్ఎన్ మనోజ, ఏఎన్ఎం బుజ్జమ్మ, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను అవమానిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఖబడ్దార్


*చెన్నారావుపేట, సెప్టెంబర్ 13, ప్రభతవార్త*



మహిళా ఓట్లతో గెలుపొంది చివరకు మహిళనే అవమానిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఖబర్దార్ అంటూ మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ తూటి పావని ఘాటుగా హెచ్చరించారు. గాజులు వేసుకోవాలంటే చేసిన వ్యాక్యాలు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా అనుర్హుడని అతని శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. చీరలు, గాజులు వేసుకున వాళ్లు ఎవరూ చేతకాని వాళ్లు కాదని, అలా అనుకుంటే నీకు కుటుంబం ఉందన్నారు. గతంలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు మిగతా పార్టీ ఎమ్మెల్యేలను లాక్కున్నప్పుడు ఎందుకు అడగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు అన్ని రకాల హామీలను నెరవేరుతున్నాయని ఇది జీర్ణించుకోలేక కౌశిక్ రెడ్డి లాంటి వాళ్లతో కేసీఆర్ ఇలాంటి జిమ్మిక్కులు చేయిస్తున్నాడని అన్నారు. ఇప్పటికైనా మహిళకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు.

## ఇంచార్జి వ్యవసాయ అధికారిగా శశికాంత్

*నల్లబెల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



నల్లబెల్లి మండల ఇంచార్జి వ్యవసాయ అధికారిగా నర్సంపేట వ్యవసాయ అధికారి ఎం. శశికాంత్ బాధ్యతలు చేపట్టారు. స్థానిక మండల వ్యవసాయ అధికారి బి. రజిత ప్రభుత్వ శిక్షణలో భాగంగా రెండు నెలల పాటు పురుగుల మందు టెస్టింగ్ ల్యాబ్‌కు సంబంధిత ఉన్నతాధికారుల ఆదేశానుసారం డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఆమె స్థానంలో నర్సంపేట వ్యవసాయాధికారి శశికాంత్ నల్లబెల్లి మండల ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతులు నేరుగా ఎఇవోలను సంప్రదించడంతో పాటు తగు వ్యవసాయ భూమికి సంబంధించిన పత్రాల ఆధారాలు చూపించి నమోదు చేసుకోవాలని ఆయన మండల రైతులను కోరారు.

## నూతన ఎస్సైని కలిసిన గిరిజన ఐక్యవేదిక నాయకులు

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



చెన్నారావుపేట నూతన ఎస్సై రాజేష్ రెడ్డిని శుక్రవారం గిరిజన ఐక్యవేదిక నాయకులు కలిశారు. ఈ మేరకు గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య భద్రు నాయక్ ఆధ్వర్యంలో ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేతో సన్మానించారు. వీరి వెంట ధరావత్ వీరస్వామి నాయక్, వీరు నాయక్, కొంగరి రాజు, భూక్య స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారుసులు కమ్యూనిస్టులే

*నర్సంపేట, సెప్టెంబర 13, ప్రభాతవార్త*




ఈ నెల 10 నుండి 17వరకు జరుగుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో గురువారం భారీ ర్యాలీ ప్రజా ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐయు వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఆనాడు భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని ఆ పోరాటానికి నాయకత్వం వహించి వేలాది ఎకరాల భూమిని ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదెనన్నారు. నెహ్రూ పటేల్ సైన్యాలను ఎదిరించి తెలంగాణ విముక్తి కోసం వేలాది మంది అమరులు కావడం జరిగిందన్నారు. ఆ పోరాట చరిత్రను కొంతమంది దోపిడి పాలక పార్టీలకు చెందిన వాళ్లు పక్కదారి పట్టించ విధంగా వక్రీకరిస్తున్నారని విమర్శించారు. వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ సహాయకార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేస్, మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య, బాబు, రాజయ్య, రవి, సమ్మక్క, ఐలయ్య, రాజమౌళి, సమ్మయ్య, రాజేందర్, అనసూర్య, పద్మ, లావణ్య, రమ, సూరయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులు

భూపాలపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆలిండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీపీఎం పార్టీ శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించింది. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీడిత ప్రజల పెన్నిధి, కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళ, రైతు, కూలి సమస్యలపై స్పష్టమైన అవగాహనతో పనిచేసినటువంటి నాయకుడు సీతారాం ఏచూరి అని అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు. ఆయన ఆశయ సాధనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశెట్టి రాజయ్య, రమేష్, కడప శేఖర్, మేకల మహేందర్, రజిత, ఒనపాకల లింగయ్య, లక్ష్మయ్య, ఉదయ్, మామిడి రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

### -క్రీడాకారులను అభినందించిన ప్రిన్సిపాల్ లాలు

కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ఈనెల 6న ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామడుగు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ బాయ్స్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ ట్రైల్స్ నిర్వహించారు. ఇట్టి పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి కరీంనగర్ జట్టుకు ఎంపికైన కాటారం గిరిజన గురుకుల బాలురకు చెందిన క్రీడాకారులు డి.చరణ్, బి.భరత్, బి.అజయ్ నేటి నుండి 16వరకు వరంగల్ జిల్లా హన్మకొండలోని జెఎన్ఎస్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. వీరి ఎంపిక పట్ల గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బి.లాలు, వైస్ ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, పిడి మహేందర్, పిఈటి శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, ఉపాధ్యాయులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

కాటారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం జరిగిన అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగాలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన పవిత్రం శ్రీనివాస్ మొట్టమొదటి సారిగా కాటారం ముదిరాజు సంఘ గణపతి నవరాత్రి ఉత్సవాలకు వచ్చిన సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, అట్టెం పోచయ్య, గద్దం చంద్రయ్య, పున్నం రమేష్, నాయిని పవన్, రాజు, మౌనిక, అనిత, శిరీష, ముదిరాజ్ సంఘం నుంచి సన్మానం చేసినట్లు ప్రకటించారు.



## సిసిఎస్ ఇన్స్‌పెక్టర్‌గా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సిసిఎస్) ఇన్స్‌పెక్టర్‌గా ఎన్.వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2009 ఎస్సై బ్యాచ్‌కు చెందిన వెంకటేశ్వర్లు మంథని సీఐగా పని చేస్తూ, భూపాలపల్లి సిసిఎస్ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీ అయ్యారు. సిసిఎస్‌లో బాధ్యతలు చేపట్టిన తరువాత ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరేని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్పీ ఇన్స్‌పెక్టర్ నిర్వహించాల్సిన విధులపై దిశా నిర్దేశం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహదేవపూర్(కాటారం), ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం, సూరారం సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నేడు సబ్‌స్టేషన్ మెంటనెన్స్ దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని మహాదేవపూర్ ఏఈ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 12గంటల నుండి 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## గణపతి నిమజ్జనానికి ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పీ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రంలోని కాకతీయులు నిర్మించిన గణపసముద్రం సరస్సు వద్ద గణపతి నిమజ్జనానికి ఏర్పాట్లను భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు శుక్రవారం పరిశీలించారు. మరో రెండు రోజుల్లో గణపతి నిమజ్జనానికి గణపురం, రేగొండ, వెంకటాపూర్, భూపాలపల్లి చుట్టపక్కల ప్రాంతాల నుండి అనేక గణపతి విగ్రహాలు నిమజ్జనం కోసం గణప సముద్రం సరస్సుకు చేరనుండగా సరస్సు వద్ద ఏర్పాట్లను భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని కోరారు. విగ్రహాలను దింపడానికి క్రేన్, గజ ఈతగాళ్లను, రెస్క్యూ టీం, సరస్సు వద్ద విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ రావు, చిట్యాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పులి వెంకట్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, జెన్‌కో ఏడి లింగయ్య, గణపురం పంచాయతీ కార్యదర్శి విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు

కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



కాటారం మండలంలోని చింతకాని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా హిందీ ఉపాధ్యాయులు పి.రాజారామ్‌ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు రాజబాబు, శారద, రవీందర్, జయరాజ్, రాజారాం, హరిక. విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

మహదేవపూర్(కాటారం), ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల బొమ్మాపూర్ గ్రామానికి చెందిన కోయ పెంటక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను మహాదేవపూర్ ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు పుప్పిరెడ్డి రంజిత్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. పెంటక్క ఆత్మశాంతి చేకూరేలా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ప్రకటించారు. అనంతరం బాధిత కుటుంబానికి బియ్యం బ్యాగును అందజేశారు. కార్యక్రమంలో బొమ్మాపూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## సింగరేణిలో అప్రంటీస్ శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త

ఐటీఐలో శిక్షణ పొందిన యువతీ, యువకులకు సింగరేణి సంస్థలోని 11 ఏరియాల్లో అప్రెంటీస్ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 2024=25 సంవత్సరానికి గాను వివిధ ట్రేడ్‌లలో ఐటిఐ అభ్యర్థులకు మినిష్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ కొరకు సింగరేణి సంస్థ అప్రెంటీస్ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఆసక్తి కలవారు సింగరేణి వెబ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసి అట్టి దరఖాస్తులను ఈనెల 24వ తేదీలోపు భూపాలపల్లి ఏరియాలోని విటిసిలో అందజేయాలని, ఇట్టి అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లా స్వర్ణకార సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్వర్ణకార సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అధ్యక్షులుగా రామగిరి సదానందం, ప్రధాన కార్యదర్శిగా కట్టా శంకరమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటిని పలువురు నాయకులు అభినందించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల కార్యక్రమంకు రాష్ట్ర కమిటీ తరపున పరిశీలకులుగా కట్టా ఈశ్వర్‌ప్రసాద్, హరినాథ్ హాజరు కాగా ఇద్దరు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

## ఉత్సాహంగా అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

భూపాలపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త

ఉత్సాహంగా అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు జరిగాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీలను భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించటం జరిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ నరేష్‌కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని, జిల్లాకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పూతల సమ్మయ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లాకు చెందిన జువాంజి దీప్తీ పారా ఒలంపిక్స్‌లో కాంస్య పతకం సాధించి గ్రామీణ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలించిందని అన్నారు. బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో క్రీడా జీవితాన్ని ప్రారంభించిన బి వినోద్‌కుమార్ సౌత్ ఏషియన్ చాంపియన్ షిప్‌లో రజత పతకం సాధించినందుకు అభినందనలు తెలియజేశారు. శుక్రవారం జరిగిన అథ్లెటిక్స్ ఎంపిక పోటీలలో అండర్ 14, 16, 18, 20 వయస్సు విభాగాల్లో బాలురు, బాలికలకు లాంగ్‌జంప్, షాట్‌పుట్, జావెలిన్‌త్రో, పరుగుపందెం, నిర్వహించగా గెలుపొందిన క్రీడాకారులను ఉస్మానియా యూనివర్సిటిలో జరగబోయే సౌత్ జోన్ క్రీడలకు పంపిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సారంగపాణి, మడిక రాజయ్య, జాగరి అజయ్‌కుమార్, ఐశ్వర్య, కావ్య, తిరుమల, ఫిజికల్ డైరెక్టర్లు సుదం సాంబమూర్తి, సిరంగి రమేష్, విజిత, జయపాల్, శ్రీనివాస్, వీరన్న, భానుప్రసాద్, పూర్ణిమ, రవీనా తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు

**-సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



*మహబూబాబాద్,సెప్టెంబర్13,(ప్రభాతవార్త):* శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని నిజాం చెరువును నిమజ్జనానికి సిద్ధం చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గణేష్ ఉత్సవ కమిటీలతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఊరేగింపు జరిగే దారుల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని చెరువుల వద్ద బారికేడ్స్ నిర్మించాలన్నారు. నిమజ్జనం ప్రాంతంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనంపై ప్రత్యేక బృందాలను షిఫ్టుల వారిగా నియమించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సూచించబడిన చెరువుల్లో మాత్రమే నిమజ్జనం చేయాలని వాగుల్లో నిమజ్జనం చేయకూడదన్నారు. సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉండాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాలు ఎగురవేయాలని, ప్రొటోకాల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు, జెడ్పిసిఈవో నర్మద, బీమ్లానాయక్, సమ్మిరెడ్డి, హరిప్రసాద్, పవన్‌కుమార్, మదన్‌మోహన్, మున్సిపల్ కమిషనర్లు, డియంహెచ్‌వో, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవం

*మహబూబాబాద్ రూరల్,సెప్టెంబర్13,(ప్రభాతవార్త):*



మండలంలోని బ్రహ్మణపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ధరావత్ భద్రు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హిందీ ఉపాధ్యాయుడు మాడిశెట్టి సూర్యప్రకాష్ మాట్లాడుతూ హిందీ భాష భారతదేశంలో ఎక్కువగా మాట్లాడే భాష అని హిందీ భాష దేశ ఐక్యమత్యానికి ప్రతీక అన్నారు. హింది ఒక్కరు నేర్చుకోవాలని ఇంతటి ప్రాధాన్యం ఉన్న హింది భాషను 1949సెప్టెంబర్ 14న భారత రాజ్యాంగం జాతీయ భాషగా గుర్తించిందన్నారు. హింది భాషపై నిర్వహించిన వకృత్వ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పి.మౌనిక, పవన్‌రాజ్, శ్రీదేవి, కృష్ణమూర్తి, శంకర్, ఉపేందర్, శంకర్, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ హింది భాష దినోత్సవం

*మరిపెడ,సెప్టెంబర్13,(ప్రభాతవార్త):*



మున్సిపాలిటి పరిధిలో శుక్రవారం మరిపెడ ఉన్నత పాఠశాలలో జాతీయ హింది దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో హింది అధికారి భాషగా ఉందన్నారు. 1949లో మొదటిసారిగా హిందిని అధికార భాషగా గుర్తించడం జరిగిందన్నారు. హింది ఉపాధ్యాయులు చెప్పె విషయాన్ని విషయాలను విద్యార్థులు జాగ్రత్తగా గమనించి హిందిని నేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా హింది ఉపాధ్యాఉలు సురేష్, అనితల ఆధ్వర్యంలో హింది భాషపై వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం హింది ఉపద్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనాచారి, శ్రీశైలం, నెహ్రు, స్వప్న, శౌరి, రమేష్‌రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదాబేగం, బాబురావు, రాజకుమారి, సుధ, మంజుశ్రీ, పద్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పనుల పరిశీలన

*కురవి,సెప్టెంబర్13,(ప్రభాతవార్త):* డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు కురవి పెద్ద చెరువు వద్ద బతుకమ్మ రోడ్డు పనులను శుక్రవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్ నాయకులతో కలసి పరిశీలించారు. గణేష్ నిమజ్జనం, బతుకమ్మ పర్వదినాలను పురస్కరించుకొని యుద్దప్రాతి పదికన ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆయన వెంట కామిండ్ల ఆనందం, వీరన్న, లక్ష్మయ్య, వినోద్, వీరన్న, లక్ష్మణ్‌నాయక్, రాజు, నాగరాజు, వీరన్న, శరత్, యాకరాజు, అనిల్, రాజు తదితరులు ఉన్నారు.

## ఇల్లులేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

*కురవి,సెప్టెంబర్13,(ప్రభాతవార్త):*




ఇల్లులేని వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద ఇళ్ళు మంజూరు చేయాలని సిపిఐఎం కురవి గ్రామపార్టీ కార్యదర్శి కట్ల కృష్ణయ్య కోరారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో అక్రమాలకు పాల్పడ్డ కాంట్రాక్టర్లపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలన్నారు. డుబుల్‌బెడ్‌రూం ఇళ్ల నాసిరకంగా ఉన్నాయని సిసిరోడ్లు లేక ఇటీవల కురిసిన వర్షాలకు ఇండ్లు మునిగిపోయాయన్నారు. అకాల వర్షాలకు ప్రజలతో పాటుగా పంటపొలాలు మునిగిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన ప్రతి కుటంబానికి రూ.లక్ష చొప్పున నష్టపరిహారం అందచేయాలని లేనియెడల కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. గంధసిరి జ్యోతిబసు, వెంకన్న, వీరభద్రం, జమాల్, వీరయ్య, పద్మ, నర్సయ్య, సరిత, వినోద తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

*మహబూబాబాద్,సెప్టెంబర్13,(ప్రభాతవార్త):*



గత ఎన్నికలకు ముందు సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఎస్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న కోరారు. శుక్రవారం కమిటీ సభ్యులతో కలసి మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్‌ను కలసి సంబంధిత వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలతో మాకు వచ్చే జీతం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మమ్ములను నమ్మించి మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇచ్చి హామి మేరకు రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. స్పందించిన ఎంపి న్యాయం చేస్తామని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి లింగమూర్తి, ఐటిఐ నారాయణ తదితరులు ఉన్నారు.

## మెడికల్ క్యాంపుల పరిశీలన

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్13,(ప్రభాతవార్త):*



మున్సిపాలిటి పరిధిలోని ఎన్‌జీవోస్ కాలనీలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడేతో పాటు మెడికల్ క్యాంపులను సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి కుళాయిలను, పంప్‌హౌజ్‌లను ప్రతి 15రోజులకు ఒకసారి శుభ్రం చేసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. మెడికల్ క్యాంపులో ప్రతి ఒక్కరిని పరిక్షించి మందులు అందజేయాలన్నారు. మొత్తం 30మందిని పరీక్షించి మందులు ఇవ్వడం జరిగిందని, జ్వరం వచ్చిన నలుగురికి రక్తపూత నమూనాలను సేకరించి టిహబ్‌కు పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అశ్విని, ఆశాలు యశోద, రాధ, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## ఛలో హైద్రాబాద్‌ను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్13,(ప్రభాతవార్త):*



కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 30న తలపెట్టిన ఛలో హైద్రాబాద్‌ను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు పర్వత కోటేష్, శ్రీధర్, హలావత్ లిగన్నలు పిలుపునిచ్చారు. శుక్రవారం సంబంధిత గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్‌లను తెచ్చి పౌరుల స్వేచ్ఛను, ప్రశ్నించే గొంతులను అణిచివేసే కుట్ర చేసిందన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనంగా రూ.26వేలు అందజేయాలన్నారు. వెంటనే లేబర్‌కోడ్‌లను రద్దు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత సమస్యల పరిష్కారంకై ఈ నెల 30న హైద్రాబాద్‌లో భారీ ప్రదర్శన, ఇందిరాపార్కులో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.డి జబ్బార్, నాగేశ్వర్‌రావు, లక్ష్మయ్య, రాము తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్తిశ్రద్ధలతో కుంకుమపూజ


*మరిపెడ,సెప్టెంబర్13,(ప్రభాతవార్త):*



మున్సిపాలిటి కేంద్రంలోని మరిపెడ పట్టణ పద్మశాలి సంగం, ఆర్‌ఎస్ ప్లాజా గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణనాధుడి మండపాల వద్ద శుక్రవారం మహిళలు భక్తి శ్రద్ధలతో మహిళలు పసుపు, కుంకుమ, జాకెట్‌ముక్క, తమలపాకులు, పూలు, పండ్లు, టెంకాయలతో కుంకుమ పూజ నిర్వహించారు. తమ కుటుంబాలతో పాటు గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో పిల్లలు, పశుసంపదతో సుఖసంతోషంగా ఉండాలని గణనాధున్ని వేడుకున్నారు. వేద పండితులు ప్రసాద్‌శర్మ, రఘురాం శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం గణేష్ నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులు, ఆర్‌ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## పాముకాటుకు గురైన వ్యక్తికి ఆర్థికసాయం

*మరిపెడ,సెప్టెంబర్13,(ప్రభాతవార్త)*



మండలం లోని తాళ్లఊకల్ గ్రామానికి చెందిన జటంగి సౌనయ్య ఇటీవల పాముకాటుకు గురయ్యాడు. శుక్రవారం బాధితునికి అదే గ్రామానికి చెందిన తాళ్లఊకల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 131మంది కలసి రూ.1,13,300ఆర్థిక సాయంగా సౌనయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మురళి, వెంకన్న, లింగన్న, తిరుపతయ్య, రమేష్, రవి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# ‘రహదారి కాదు ఇది మృత్యుమార్గం’

**కేసముద్రం రొడ్డుపై పొంచి ఉన్న ప్రమాధం**

**ప్రమాధం జరిగితేనే**

**పట్టించుకుంటారా...?**

**పట్టించుకొని అధికారులు**

*నెల్లికుదురు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

నెల్లికుదురు మండల కేంద్రం నుండి కేసముద్రం వెళ్ళురోడ్డు తారసింగ్‌బావి హానుమాన్ ఆలయం సమీపంలో రొడ్డు వరుస గుంతలు పడి వాహానాలకు ఇబ్బందిగా మారింది. ఈ రహదారిపై గుంత పడటంతో ఈ రహదారిపై అవగాహాణ ఉన్న వాహానఛోదకులే గుంతను తప్పివ్వడానికి డ్రైవింగ్ చేయడాని తీవ్ర ఇబ్బందిని ఎదుర్కోంటున్నామని డ్రైవర్లు వాపోతున్నారు. ఇక రోడ్డు సంగతి తెలియని కొంత డ్రైవర్లు ఈ మార్గం గుండా వేగంతో ప్రయాణిస్తే అగుంతను తప్పివ్వలేక ఇక అంతే ప్రాణాలు గాలిలో కలిచినట్లే...అనే రీతిలో ఉన్న రోడ్డుపై ఉన్న గుంతతోపాటు గుంత పక్కనే కంకరతేలి పాడైన



రొడ్డును అర్అండ్‌బి అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల వాహానం ఛోదకులు ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు మీదుగా నిత్యం మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిదులు ప్రయాణం చేస్తున్న రొడ్డుగుంతల గురించి మాట్లాడటం లేదని ప్రజలు చర్చించుకుంటున్న క్రమంలో ఇదే రొడ్డుగుండా ఇటీవల స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ వెళ్తున్న క్రమంలో వాహానం డ్రైవర్ ఎంత ఓపికతో రోడ్డు గుంతనుండి డ్రైవింగ్ చేశారో..ఎమ్మెల్యే ప్రత్యక్షంగా చూసి ఉంటారని వాహానఛోదకులు, తండా ప్రజలు వాపోతున్నారు. సారూ..మా ఎమ్మెల్యే సారు.. మీరు ఈరోడ్డు పరిస్దితి చూశారు, కనుక కణికరించి అతి ప్రమాధకరమైన రొడ్డుగుంతపై ప్రత్యేక చోరువతీసుకుని ప్రమాధం జరుగకముందే పరిష్కారం చూపాలని ప్రజలు వేడుకుంటూ కోరుకుంటున్నారు.

## విదులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

*ఇనుగుర్తి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన దళిత కాలనీకి సంబందించి స్మశాన వాటిక స్దలం విషయంలో ఈ నెల 11న గుజ్జునూరి వెంకయ్య మృతి చెందటంతో దాహాన సంస్కారాలకు ఇరు వర్గాలు అందోళన చేస్తుండగా, సమస్య పరిష్కారం కోసం అర్ఐ నర్సింహారావు తన సిబ్బందితో వెళ్ళి సామరస్యంగా పరిష్కరించే క్రమంలో గుజ్జునూరి వినోదు తండ్రి వెంకన్న అను వ్యక్తి తన ఒంటిపై పెట్రోలు పోసుకుంటామని బయభ్రాంతులకు గురిచేస్తూ తమ విదులకు ఆటంకం కలించాడని అర్ఐ స్దానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పిర్యాదు పూర్వపరాలను పరిశీలించి సదురు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు స్ధానిక ఎస్సై మురళిధర్ రాజు తెలిపారు.

## రాష్ట్రస్ధాయి బేస్‌బాలు పోటీలకు మండల విద్యార్ధులు

*నర్సింహులపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



ఈ నెల 14,15,16 తేదిల్లో నిర్మల్ జిల్లాలో నిర్వహించే బాలబాలికల రాష్ట్రస్దాయి బేస్‌బాలు పోటీలకు మండల విద్యార్ధులకు మండల పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్ధులు ఎంపికైనట్లు ఎచ్ఎం రామ్మోహాన్‌రావు, పిఈటి శంకర్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ నెల 11న మహాబాద్ జిల్లా స్దాయిలో బేస్‌బాల్ పోటీల్లో విద్యార్ధులు అత్యుత్తమ ప్రతిభ కనపర్చి రాష్ట్రస్ధాయిలో ఎంపికైన విద్యార్ధులు సింధు, వసంత, జలజ, సరితలను పాఠశాల బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఅర్‌పిలు శేషు, రవి, నరహారి తదితరులు పాల్గొన్నారు.

## లచ్చనాయక్ దశదినకర్మకు హాజరైన పద్మాబాయి

*మహబూబాబాద్, సెప్టెంబర్13, ప్రభాతవార్త:*



సేవాలాల్‌సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబునాయక్ తాతగారు లచ్చనాయక్ ఇటీవల మరణించగా శుక్రవారం కొత్తగూడెంలో వారి దశదినకర్మకు సేవాలాల్‌సేన మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు లకావత్ పద్మాబాయి హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారి కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోవడం బాధకరం అన్నారు. అందరితో కలసిమెలసి ఉండే లచ్చునాయక్ ఈ రోజు మనమద్య లేకపోవడం దురదృష్టకరం అన్నారు. ఆమె వెంట దేవి, సేవాలాల్‌సేన నాయకులు తదితరులు ఉన్నారు.

## సభ్యత్వ నమోదుతో సంఘం బలోపేతానికి కృషి చేయాలి

*గార్ల, సెప్టెంబర్13 ప్రభాతవార్త:*



ఉపాద్యాయుల సమస్యల పరిష్కారంలో నిరంతరం పోరాడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (టిఎస్ పిఆర్టియు) సంఘంలో సభ్యత్వం నమోదు చేసుకొని సంఘం పటిష్టతకు, మరింత బలోపేతానికి ప్రతి ఒక్కరు విధిగా కృషి చేయాలని పిఆర్టియు జిలాన అద్యక్ష, కార్యదర్శులు సంకా బద్రినారాయణ, మిరియాల సతీష్‌రెడ్డి కోరారు. సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధి ముల్కనూరు, పెద్దకిష్టాపురం, గోపాలపురం, కొత్తపోచారం, పుల్లూరు, సీతంపేట, గార్ల బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలను వారు సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వంతో సంప్రదింపులు చేసి 317జీఓ ప్రకారం ఇతర జిల్లాలలో పనిచేస్తున్న ఉపాద్యాయులను సొంత జిల్లాలకు బదిలి అయ్యేవిధంగా కృషి చేస్తామన్నారు. ఉమ్మడి సర్వీస్‌రూల్స్ తీసుకొచ్చి ఎంఈఓ, డైట్‌కాలేజీ అద్యాపకులు, డిఈఓ, డిప్యూటి పోస్టుల భర్తికి కృషి చేయడమే కాక దసరా సెలవులలో స్కూల్ అసిస్టెంట్, పిజీహెచ్‌ఎం పోస్టులు, పదోన్నతులు చేపట్టే విధంగా చూస్తామన్నారు. అతిత్వరలో కొత్తహెల్త్‌కార్డు స్కీం తీసుకొచ్చి కార్పోరేట్ వైద్యం అందేలా పోరాడుతామని పెర్కోన్నారు. ఈకార్యక్రమంలో గార్లమండల పిఆర్టియు అద్యక్షులు చింతనిప్పు రమేష్, జిల్లా బాద్యులు సురేందర్‌రెడ్డి, నాగేశ్వరావు, బయ్యారం మండల పిఆర్టియు అద్యక్షులు గుగులోత్ మోహన్, ఉపాద్యాయులు మంజుల, మహ్మద్‌అలీ, తదితరులున్నారు.

## మెగా ఉచితవైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*గార్ల, సెప్టెంబర్13 ప్రభాతవార్త:*



అనుభవజ్ఞులైన వైద్యులచేత చికిత్స, ఉచితపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణితో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించనున్న మెగా ఉచితవైద్య శిభిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నోడల్ వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ అన్నారు. టెరడట జనహిత సేవాట్రస్ట్, శ్రీసత్యలయన్స్ కంటి ఆసుపత్రి, సుశృత ఫౌండేషన్, ముల్కనూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో నిర్వహించే వైధ్యశిభిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు జనరల్ ఫిజిషియను, ఆర్ధోపెడిక్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పిడియాట్రిక్, డెంటల్, కంటి, ఆయూష్ వైద్యులు పాల్గొని పరీక్షలు నిర్వహించున్నారని తెలిపారు. ఉదయం గం.9:30ల నుండి మద్యాహ్నం 2:30 వరకు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వరుధ బాదితులకు సరుకుల పంపిణీ

*నర్సింహులపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



గతవారం రోజులుగా కురిసిన ఆకాల వర్షాలకు నష్టం వాటిల్లిన వరద బాదితులకు విఅర్‌విత్‌యూ పౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రామన్నగూడెం, మండల కేంద్రానికి చెందిన బాదితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం పౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ...డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచందర్‌నాయక్ పిలుపు మేరకు సందించిన తాము నియోజకవర్గంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు స్రవంతి, శ్రీధర్ నాయుడు, ఇమామ్, బాష, వేణు, రమేష్, దాసునాయక్ వాలంటీర్లు వినయ్, వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం అంచున ప్రయాణం

**రోడ్డు నిర్మించాలంటున్న గ్రామస్థులు, ప్రయాణికులు**

*చిన్నగూడూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:*



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మండలంలోని జయ్యారం గ్రామంలోని రెండు చెరువులు తెగిపోవడంతో పంటనష్టంతో పాటు రోడ్డు మార్గాలు కూడా ద్వంసం అయ్యాయి. దీంతో జయ్యారం గ్రామం నుండి ఇతర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జయ్యారం, మన్నెగూడెం గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. జయ్యారం గ్రామంలోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో చదువుకునే మన్నెగూడెం, చుట్టుప్రక్కల తండాల విద్యార్థులు ప్రమాదం అంచున నడుస్తూ పాఠశాలకు రావాల్సి వస్తుంది. రైతుల కష్టాలు వర్ణనాతీయం: రైతులు తమ పొలాల వద్దకు వెళ్లాలన్నా, పశువులను తీసుకెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటపొలాల వద్దకు ఎరువుల బస్తాలు తీసుకెళ్లాలంటే నరకయాతన అనుభవించాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. కూలీ పనులకు వెళ్లే ప్రజలు భయం గుప్పిట్లో వాగు దాటాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలకు జయ్యారం గ్రామంలో రెండు చెరువులు తెగిపోవడం వలన భారీ పంటనష్టంతో పాటు రవాణా సౌకర్యాలు దెబ్బతినడంతో గ్రామ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల వారు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని రోడ్డు నిర్మించి ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయాలని గ్రామస్థులు, ప్రయాణికులు వేడుకుంటున్నారు.

## మర్యాధ పూర్వకంగా ఎస్సైని కలిసిన నాయకులు

*దంతాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



ఇటీవల మండలానికి నూతన ఎస్సైగా బాద్యతలు స్వీకరించిన ఎస్సై పిల్లల రాజును శుక్రవారం ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు మిడుతపల్లి వెంకన్న, పంతం విజేందర్, మాజీ సర్పంచ్ వెంకన్న, మిడుతపల్లి సురేందర్ ఎస్సైని మర్యాధ పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి శాలువాతో సన్మానించారు.

## విద్యార్థులకు టైలు బెల్టులు అందజేత

*గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

గూడూరు బాలుర హైస్కూల్‌కు చెందిన విద్యార్థులకు ఆ పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయుడి కుమారుడు తన మిత్రుడితో కలిసి టై బెల్టులు బహుకరించారు. వాటిని శుక్రవారం ఆ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌ఎం సదాశివతో పాటు ఉపాధ్యాయ బృందం కలిసి విద్యార్థులకు అందజేసారు. వివరాలిలా ఉన్నాయి. గూడూరు బాలుర ఉన్నతపాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న గుర్రాల వెంకటేశ్వర్లు కుమారుడు కుశాల్ విదేశంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా కొనసాగుతున్నాడు. కాగా అక్కడే పని చేస్తున్న అతని మిత్రుడు ఎస్ నవీన్‌తో కలిసి పాఠశాల విద్యార్థులకు 200 మందికి సరిపడా టైలు, బెల్టులు అందించేందుకు నిర్ణయించాడు. వాటిని శుక్రవారం ఉపాధ్యాయుడు



వెంకటేశ్వర్లు పాఠశాలకు తీసుకురాగా విద్యార్థులకు అందజేసారు. టైలు బెల్టులు అందజేసిన మిత్రులిద్దరికి ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు సునీత, శరత్‌బాబు, శ్రీనివాస్, శ్రీధర్, రాజు, అనిల్‌కుమార్, యాకలక్ష్మి, సులోచన, సంధ్యారాణి, వెంకటేశ్వర్లు, ప్రమీల పాల్గొన్నారు.




## స్వచ్ఛందంగా పాఠశాల ప్రాంగణం చదును

*కేసముద్రం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బురదమయమైన అక్కడి హైస్కూల్ ప్రాంగణాన్ని ఆ గ్రామానికి చెందిన ఏర్పుల స్వామియాదవ్ స్వచ్ఛందంగా తన స్వంత ఖర్చుతో చదును చేయించాడు. ప్రాంగణం బురదమయం కావడంతో విద్యార్థులు పాఠశాలలోకి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న స్వామి తన వంతు సాయంగా శుక్రవారం ట్రాక్టర్లతో మొరం పోయించి బురద లేకుండా చదును చేయించాడు. గతంలో తన తండ్రి యాకయ్య గ్రామ ఉపసర్పంచ్‌గా ఎన్నో సేవలు అందించాడని, అదే సేవా దృక్పథంతో తాను కూడా పని చేయడం జరుగుతున్నదని స్వామి అన్నారు. కాగా పాఠశాల ప్రాంగణాన్ని చదును చేయించిన స్వామిని పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంకు శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్, యాకరాజ్యం, రవి, వెంకన్న, యాకన్న పాల్గొన్నారు.

## కాట్రపల్లి వాసిని పరామర్శించిన ఎంపి

*కేసముద్రం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



మండలంలోని కాట్రపల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం పొలంలో పాముకాటుకు గురై మానుకోట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిరికొండ పద్మను మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ శుక్రవారం పరామర్శించారు. సంఘటన వివరాలను ఆమె భర్త వెంకన్నను అడిగి తెలుసుకున్నారు. పద్మకు మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులను ఎంపి కోరారు. ఈ వర్షాకాల సీజన్‌లో వైద్యులు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటూ తమ సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ టిపిసిసి సభ్యుడు దస్రునాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, ఓబిసి నాయకుడు మేకల వీరన్న, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్, కదిరి సురేందర్ పాల్గొన్నారు.

## గూడూరులో పోలీసుల వాహనాల తనిఖీ

*గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

గూడూరులో శుక్రవారం రాత్రి సిఐ బాబురావు, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈ మార్గంలో వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తమ వాహనాల తనిఖీలో భాగంగా సరైన ధృవీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, ఇన్సురెన్స్, నంబర్‌ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు కూడా విధిస్తున్నట్లు తెలిపారు. ఎవరు కూడా అవసరమైన పత్రాలు వెంట లేకుండా వాహనాలు నడపడం, రాష్ డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ లైసెన్సులు లేని వారికి వాహనాలు ఇవ్వడం, నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం నేరమన్నారు. ఇలాంటి వారిపై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.



## ప్యాడ్లు పంపిణి చేసిన ఉపాధ్యాయురాలు

*గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



ఈనెల 14న జరుపుకోనున్న హిందీ దివస్ సందర్భంగా ఓ పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయురాలు ఆ భాషపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఆరోజు సెలవుదినం కావడంతో ఒకరోజు ముందే ఆ ఆనందాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. మండలంలోని రాజనపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయురాలు మహేశ్వరి హింది దివస్‌ను పురస్కరించుకొని శుక్రవారం ఆ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాంలాల్, ఉపాధ్యాయులు చైతన్య, యాకుబ్, విజయ, నర్సయ్య పాల్గొన్నారు.

## గణపయ్య వద్ద సామూహిక కుంకుమ పూజ

*గంగారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దఎల్లాపురం గ్రామంలోని ఆదర్శ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండపం వద్ద సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు పెద్దెత్తున ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తి ప్రపత్తులతో కుంకుమ పూజలు చేసారు. పూజారి కాసుల కృష్ణమాచారి ఆధ్వర్యంలో ఈ సామూహిక కుంకుమార్చన చేయించారు. అనంతరం మండపం వద్ద హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి తీర్థప్రసాదాలు వితరణ చేసారు. కార్యక్రమంలో యూత్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం అవసరం

*కేసముద్రం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం అవసరమని, వారందించే ప్రోత్సాహకాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని కేసముద్రం హైస్కూల్ హెచ్‌ఎం బి రాజు అన్నారు. స్థానిక బుక్‌స్టాల్ యజమాని సుగన్‌సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టైలు, బెల్టులు బహుకరించిన సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాల పిడి కొమ్ము రాజేందర్ చొరవతో బుక్‌స్టాల్ యజమాని తమ పాఠశాల విద్యార్థులు 285 మందికి టైలు బెల్టులు అందజేసేందుకు ముందుకొచ్చారని ఆనందం వ్యక్తం చేసిన హెచ్‌ఎం ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నరసింహారెడ్డి, కుమారస్వామి, కృష్ణవేణి, శ్రీనివాస్, సదయ్య, శ్రీవిద్య, నాగయ్య, నిజాంమియా, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమాలకు లోటు

*గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*




సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ అన్నారు. ఏచూరి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో గూడూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వామ పక్ష నాయకుడిగా, పార్లమెంటేరియన్‌గా ఆయన దేశ ప్రజలకు చేసిన సేవలు ఎంతో విలువైనవన్నారు. ఉన్నత కుటుంబంలో పుట్టినప్పటికీ దేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రజా ఆందోళనలు చేపట్టిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు మండల నాయకులు బందెల వీరస్వామి, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య, అరకాల స్వామి పాల్గొన్నారు.

## పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలి

*గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎలను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య డిమాండ్ చేసారు. అదేవిధంగా 47శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించాలని, సరెండర్‌లీవ్ బకాయిలు, మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులు, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. 317 జిఓ ద్వారా రాష్ట్రంలో ఉపాధ్యాయులకు స్థానికతను కల్పించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు మంజూరైన నిధులు వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ ఖళీలను భర్తీ చేయాలని కోరారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని, మౌలిక వసతులు కల్పించాలని, ఆ శాఖ వ్యాయామ ఉపాధ్యాయులు, భాషా పండితులకు న్యాయం చేయాలని తమ సంఘం డిమాండ్ చేస్తున్నదన్నారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు మోకాళ్ల వెంకన్న, చుంచ బాలయ్య పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషణోత్సవం

*గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



మండలంలోని మర్రిమిట్ట శివారు తోటదస్రుతండా, పొనుగోడు సమీపంలోని చిర్రకుంటతండా అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిధిలోని లబ్ధిదారులకు పోషకాహార ప్రాధాన్యత గురించి అవగాహన కలిగించారు. దస్రుతండా కేంద్రంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్న పిల్లలకు అన్న ప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు. పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పోషణ మాస ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు కళావతి, విజయకుమారి, ఎఎన్‌ఎం స్వరూప, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, పార్వతి, యాకలక్ష్మి, మంగ, ముత్యం స్వరూపరాణి, ఎం పద్మ, ఎన్ స్వరూప, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారులు పంచాయతీ నిధులపై అవగాహన కల్గి ఉండాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ ప్రత్యేకాధికారుల విధులు కీలకం..

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీ విధులపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని మండల ప్రత్యేకాధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలతో గ్రామ పంచాయతీ విధులు, బాధ్యతలు, పారిశుద్ధ్యం, చెట్లు పెంపకం, గ్రామ పంచాయతీలు అభివృద్ధి, వీధి దీపాలు, జనన మరణాల రిజిస్ట్రేషన్, ప్రజారోగ్యం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులకు పిపిటి ద్వారా వివరించారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశిత లక్ష్యాలను గ్రామాలలో క్షేత్ర స్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులదేనని అన్నారు. సర్పంచ్ల మాదిరిగానే గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు అన్ని రకాల అధికారాలు కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు గ్రామ పంచాయతీ విధులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి ఖచ్చితంగా గ్రామాలను పరిశీలించాలని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి గ్రామాల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..ప్రత్యేక అధికారుల విధులు చాలా కీలకమైనవని సేవల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో అన్ని శాఖల సిబ్బందితో తరచూ సమీక్షలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌళిక సౌకర్యాలు కల్పించి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. గ్రామాలలో కనీస అవసరాలైన విద్యుత్, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా రక్షణ చర్యలు, పెండింగ్‌లో ఉన్న రోడ్లు, మురుగునీటి కాల్వల పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతిరోజు గ్రామాల్లో పర్యటించి ఉద్యోగులకు ఎప్పటికప్పుడు తగు సూచనలు చేయాలన్నారు. ప్రత్యేక అధికారులకు గ్రామాలపై పూర్తి అవగాహన కల్గి ఉండాలని, ఎవరైనా అవకతవకలకు, అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక అధికారులు గ్రామాలను అభివృద్ధి చేయాలని అన్నారు. సర్పంచ్ ఎన్నికలు జరిగే వరకు పూర్తి స్థాయిలో బాధ్యతలు నిర్వహించాలని, సీజనల్ వ్యాధులపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. గణేష్ నిమజ్జనం, దసరా, సద్దుల బతుకమ్మ పండుగలకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పంటనష్టం, వరద ప్రభావిత నష్టాలను అంచనాలు వేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, మండల ప్రత్యేకాధికారులు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా





**పభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ పరిధిలోగల నెల్లుట్ల చెరువువద్ద గణేష్ నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్‌దీపాలను, బారికేడ్‌లను ఏర్పాటు చేయాలని, గణేష్ విగ్రహ నిమజ్జనాలకు క్రేన్‌లను, తెప్పలను సరిపడ అందుబాటులో ఉంచాలని, వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సిబ్బందిని నియమించాలని, అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, నిమజ్జన ప్రదేశాల్లో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అపశృతులకు తావులేకుండా కట్టుదిట్టమైన అన్ని చర్యలు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జనగామ ఏసీపీ పార్థసారథి, ఆర్డీవో కొమురయ్య, విదునయత్ ఎస్ఈ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి పి.హెచ్.సి ఆకస్మిక తనిఖీ

### రికార్డుల పరిశీలన,సిబ్బంది పని తీరు మెరుగుపరుకోవాలని

### నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### డి.ఎమ్.హెచ్.ఓ డా.లలితాదేవి

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండలంలోని రాయపర్తి పి.హెచ్.సి సెంటర్‌ను జిల్లా వైద్యాదికారిణి డా.లలితాదేవి ఆకస్మిక తనిఖీ చేశారు.పిహెచ్‌సిలో అందుతున్న సేవలను పరిశీలించారు.మందుల స్టాక్‌ని ల్యాబ్ రికార్డులను పరిశీలించారు.సిబ్బంది పని తీరు ఇంకా మెరుగుపరుచుకోవాలని అన్నారు.వర్షాకాలంలో గ్రామాల్లో ప్రజలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి గ్రామాల్లో మెడికల్ క్యాంపులు పెట్టాలని ఆదేశించారు.

గర్భిణి స్త్రీలకు,చిన్న పిల్లలకు ఎప్పటికపుడు క్రమం తప్పకుండా టీకాలు వేయాలని నాణ్యమైన వాక్సినేషన్ చేయాలన్నారు.సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని సూపర్‌వైజరీ క్యాడరీ, సిబ్బంది గ్రామాలు విజిట్ చేస్తూ ఏ.ఎన్.ఎమ్ లను హెల్త్ అసిస్టెంట్‌లకు తగు సూచనలు ఇస్తూ ఇప్పకపుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.తీవ్రమైన వ్యాదులలో భాదపడుతున్న వారిని పరకాల సివిల్ హస్పటల్‌కు కాని ఎంజిఎమ్‌కు గాని పంపిచాలని సూచించారు.గ్రామపంచాతీ సిబ్బందితో కలిసి పని చేసి గ్రామాలను స్వచ్ఛ ఆరోగ్య గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈకార్యక్రమంలో స్తానిక వైద్యాధికారిణి డా.స్వాతి సిబ్బంది పాల్గొన్నారు.



## అక్రమ అరెస్ట్‌లు అప్రజాస్వామికం

### రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపిన

### ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

**మహబూబాబాద్,సెప్టెంబర్13,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో గత రెండు రోజుల నుండి బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని ఇది అప్రజాస్వామికం అని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం నుండి ర్యాలీగా మదర్‌థెరిస్సా విగ్రహం వరకు వెళ్లి అక్కడ రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును అక్రమంగా అరెస్ట్ చేయడం బాధాకరం అన్నారు. పార్టీ మారిన వ్యక్తులపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశాలు జారిచేస్తే బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి చైర్మన్ పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించిన పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై గాంధీ అనుచరులు దాడి చేశారని ఇది అత్యంత దురదృష్టకరం అన్నారు. రాష్ట్ర ప్రజలు అంతా గమనిస్తున్నారని ఈ కాంగ్రెస్ పార్టీ చేసే అరాచకాలను బొందపెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఈ దాడి ఘటనను ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు. అరికెపూడి గాంధీకి ఏమాత్రం ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే తక్షణమే వారితో పాటు పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో అక్రమ అరెస్ట్‌లు ఇలాగే కొనసాగిస్తే బిఆర్ఎస్ కార్యకర్తలు నిలువరించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, రవికుమార్, పాషా, కన్నా, వెంకన్న, రంజిత్, తేళ్ల శ్రీను వివిధ మండలాల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోటచెరువును పరిశీలించిన సిపి, జిల్లా కలెక్టర్



### నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్,ప్రభాతవార్త**

ఈనెల 16న ట్రై సిటీ పరిధిలో నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి వరంగల్ నగరంలో గణేష్ ప్రతిమలు నిమజ్జనం చేసే చెరువులో ఒకటైన కోట చెరువును వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, వరంగల్ కలెక్టర్ డా.సత్యశారద, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, వరంగల్, ట్రాఫిక్ ఏసిపిలు నందిరాం నాయక్, సత్యనారాయణతో పాటు నీటిపారుదల, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, విద్యుత్, స్థానిక పోలీసు అధికారులతో కలిసి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో సిపి, కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. నిమజ్జనం ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన క్రేన్లు, సిబ్బంది నియామకం, విద్యుత్ భారీకేడ్లు, తెప్పల ఏర్పాట్లుపై సిపి, కలెక్టర్ అధికారులతో చర్చించారు.